
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
అన్నమయ్య
గురువారం | 5 మార్చి 2026
పేజీలు 8

## చైన్ స్నాచింగ్ కేసులపై

# ప్రత్యేక దృష్టి

-సెప్టెంబర్ 2025 నుండి ఇప్పటి వరకూ ఐదు చైన్ స్నాచింగ్ కేసుల్లో రూ. 5.35 లక్షల విలువైన బంగారు నగల రికవరీ

-మహిళలు నగలు ధరించి బయటకు వెళ్ళేటపుడు అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ వెల్లడి



**కడప క్రైమ్ మేజర్ న్యూస్:** కడప జిల్లాలో సి.సి కెమెరాల నిఘాను బలోపేతం చేసి దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు జరగకుండా చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్.పీ నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 495 సి.సి కెమెరాలు, మ్యాట్రిక్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 650 కెమెరాలు, ప్రైవేట్ సి.సి కెమరాలు 4732 మొత్తం 5877 సి.సి కెమెరాలు పనిచేస్తున్నాయని, పోలీస్ శాఖ, మ్యాట్రిక్స్ సి.సి కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ల ద్వారా పర్యవేక్షిస్తూ అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ఏడాది సెప్టెంబర్ నుండి ఇప్పటి వరకు జిల్లాలో 12 చైన్ స్నాచింగ్ కేసులు నమోదవగా అందులో మిగతా 2లో

## జిల్లా స్థాయికి ఎంపికైన

# శ్రీ ప్రత్యూష హైస్కూల్ విద్యార్థులు

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా పుల్లంపేటలోని శ్రీ ప్రత్యూష హైస్కూల్ విద్యార్థులు ప్రతిష్టాత్మక ఇన్స్పైర్ అవార్డ్స్ పథకంలో జిల్లా స్థాయికి ఎంపికై పాఠశాలకు గౌరవం తెచ్చారు. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. 8వ తరగతి విద్యార్థి ఎస్. శ్రీచరణ్ రూపొందించిన "అటానమస్ ఫైర్ ఫైటింగ్ రోబోట్" ప్రాజెక్ట్ అగ్ని ప్రమాదాలను స్వయంచాలకంగా గుర్తించి ఆర్పగల సాంకేతికతతో రూపుదిద్దుకుంది. అగ్నిమాపక చర్యల్లో మానవ జోక్యాన్ని తగ్గించే విధంగా ఈ నమూనా రూపొందించబడింది. అదేవిధంగా, 9వ తరగతి విద్యార్థిని కె. తనూజ రూపొందించిన "స్మార్ట్ అండ్ సెక్యూర్ మ్యాన్ హోల్ ఫర్ రైనీ సీజన్ " ప్రాజెక్ట్ వర్షాకాలంలో ఓపెన్ మాన్ హోల్స్‌వల్ల జరిగే ప్రమాదాలను నివారించే లక్ష్యంతో రూపొందిం చబ డింది. మాన్‌హోల్ స్థితిని గుర్తించి సంబంధిత అధికారులకు హెచ్చరికలు పంపే విధంగా ఈ ఆలోచన రూపుదిద్దుకోవడం విశేషం. విద్యార్థుల సృజనాత్మకతకు ఇది నిదర్శన మని హెడ్మాస్టర్ గంజి సుబ్బ నరసింహులు పేర్కొన్నారు. కరస్పాండెంట్ కాసుల భాను ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులను మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులు నరసింహులు, ప్రసన్న మరియు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.




# భూకబ్జాలకు కేర్ ఆఫ్ మేడా ఫ్యామిలీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

- వందల ఏకరాల భూమి ఒకే కుటుంబానికి
- అసైన్మెంట్ లేకున్నా డీకేటి భూములు మేడా కుటుంబ హస్తగతం.
- ప్రభుత్వ భూమిని అప్పనంగా స్వాధీనం చేసుకున్న వైసిపి నాయకులు.
- ఉపాధి కూలీలను కూడా వదలని వైనం.
- అక్రమ భూములను రద్దు చేసిన మళ్ళీ కోర్టు ను ఆశ్రయించి దుశ్చర్య.
- నందలూరు టిడిపి నాయకుల ధ్వజం

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలంలో ప్రభుత్వ భూములు వందల ఏకరాలు మేడా కుటుంబ సభ్యులు పేరు మీద ఆన్లైన్ చేయడం జరిగిందని మండల టిడిపి అధ్యక్షుడు జంగంశెట్టి సుబ్బయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా బుధవారం మండల టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు అందులో పార్టీ నాయకులతో కలసి మాట్లాడిన ఆయన నందలూరులో మేడా కుటుంబం విచ్చలవిడిగా ఎక్కడ ప్రభుత్వ భూమి కనబడిన దాని తమ కుటుంబ సభ్యుల పై ఆన్లైన్ చేడం జరిగిందని అన్నారు. ఒక కుటుంబానికి 2 నుండి 3 ఎకరాలు ప్రభుత్వం అసైన్మెంట్ కేటాయించడం జరుగుతుంది. కానీ అందుకు విరుద్ధంగా ఒకే కుటుంబం నకు చేసిన మేడా సోదరులు వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఆన్లైన్ చేసుకోవడం జరిగింది అని అన్నారు. గత 10 సంవత్సారాలు అధికారం అడ్డు పెట్టుకొని సెంటు భూమి కూడా లేకుండా చేశారని విమర్శించారు. కొండలు, గుట్టలు కూడా చదును చేసిన ఘనులు ప్రస్తుత ఎంపీపీ అని అన్నారు. జాయింట్ కలెక్టర్ మండలంలోని అసైన్మెంట్ కానీ ప్రభుత్వ భూములను తిరిగి తీసుకోవాలన్న జీవో మండలానికి పంపించినప్పటికీ తాహాసిల్దారు స్పందించకపోవడం అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని వారు అన్నారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ మాట్లాడుతూ ఎర్ర చెరువు పల్లి పంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ భూములను కాకుండా కొండలను ఉపాధి హామీ రోజువారీ కూలీల ద్వారా చదును చేసి అందులో వ్యవసాయం ఘనత మేడా కుటుంబం కు దక్కుతుందని అన్నారు. పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ భూమిలో మండలంలోని మిగతా 2లో

## రాజంపేటలో ఘనంగా ప్రారంభమైన శ్రీ అన్నపూర్ణ ఫ్యామిలీ రెస్టారెంట్

- ప్రారంభోత్సవంలో పాల్గొన్న పలువురు ప్రధాన నాయకులు

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** రాజంపేట మండలం భువనగిరిపల్లి ఆర్చి వద్ద, ఎంఎస్ టవర్స్ లాడ్జి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అన్నపూర్ణ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాజంపేట పట్టణంలోని పలువురు ప్రధాన నాయకులు పాల్గొని రెస్టారెంట్ అధినేత కుసులూరు హరికృష్ణను అభినందించారు. పాల్గొన్న వారిలో ముఖ్యంగా రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి మిగతా 2లో



## ఎండాకాలం.. జర భద్రం..

# ఏపీలో ఎండలే ఎండలు

### వడదెబ్బకు గురయ్యే అవకాశం..



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వేసవి కాలం రాకముందే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మార్చి మొదటివారంలో దేశంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 6.5 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) హెచ్చరించింది. ఈ నేపథ్యంలో మార్చి నెలలోనే ఎండలు, మిగతా 2లో

సూర్య www.suryaa.com
YSR KADAPA / ANNAMAYYA
వైఎస్ఆర్ కడప/అన్నమయ్య

## చైన్ స్నాచింగ్ కేసులపైప్రత్యేక దృష్టి

**(మొదటి పేజీ తరువాయి)**5 కేసులను ఛేదించి రూ. 5,35,000 విలువైన బంగారు నగలను వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో స్వాధీనం చేసుకోవడం జరిగిందని, మిగిలిన కేసులను చేధించేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే నిందితులను అరెస్ట్ చేసి చోరీ సొత్తు రికవరీ చేస్తామని ఎస్.పీ తెలిపారు. జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ల ద్వారా బ్లూకోల్ట్ సిబ్బంది విధులను పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. బ్లూ కోల్ట్ సిబ్బంది ఇటీవల పలు కేసుల్లో తక్షణమే స్పందించి బాధితులు పోగొట్టుకున్న సొత్తును రికవరీ చేయడంలో కీలక పాత్ర పోషించారని వివరించారు. అంతేకాకుండా, నిర్మానుష్య ప్రాంతాల్లో కూడా అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచి పోలీస్ పెట్రోలింగ్ పెంచడమైనదని తెలిపారు.

**మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

మహిళలు తగిన సూచనలు పాటించాలని జిల్లా ఎస్.పీ కోరారు. నివాసం ఉంటున్న ప్రాంతాల్లో, చుట్టు పక్కల ఎవరైనా అనుమానస్పదంగా కొత్త వ్యక్తులు తిరుగుతుంటే వెంటనే 112 పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. బంగారు ఆభరణములు ధరించి మహిళలు ఒంటరిగా వాకింగ్ కు గాని నిర్మానుష్యమైన ప్రదేశం కు వెళ్ళినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## రాజంపేటలో ఘనంగా ప్రారంభమైన శ్రీ అన్నపూర్ణ ఫ్యామిలీ రెస్టారెంట్






**(మొదటి పేజీ తరువాయి)** అమర్నాథ్ రెడ్డి, రాజంపేట టిడిపి ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు, రాజంపేట జనసేన పార్టీ ఇన్చార్జి యల్లటూరు శ్రీనివాస రాజు, జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ, నాగ సుధాకర్ రెడ్డి, పృథ్వీపతి రెడ్డి, ఊటుకూరు నీటి సంఘం అధ్యక్షులు నామ హరినాథ్, ఆంధ్రప్రదేశ్ న్యాయ వృత్తుల సంఘు అధ్యక్షులు, బిజెపి నాయకులు తోట ధీరజ్, సతీష్ కుమార్ రాజు, పెడకాల సుధాకర్, గొల్లపూటి శివ నారాయణ చౌదరి, నాగోతు రమేష్ నాయుడు, మన్నేరు లక్ష్మీ నరసయ్య, తోట వెంకట్ తదితరులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజంపేట పట్టణంలో ఇంత అత్యాధునిక స్థాయిలో స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు, పుష్కరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని లక్ష్యంతో రెస్టారెంట్ అధినేత కుసులూరు హరికృష్ణ ఈ రెస్టారెంట్ ను ప్రారంభించారని ఇది చాలా అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రతి ఒక్కరిని శ్రీ అన్నపూర్ణ ఫ్యామిలీ రెస్టారెంట్ అధినేత కుసులూరు హరికృష్ణ సాదరంగా ఆహ్వానించి సాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. వ్యాపార రంగంలో యువత ఉత్సాహంగా ముందుకు రావడం శుభపరిణామం అని, ఈ రెస్టారెంట్ దినదినాభివృద్ధి చెంది వినియోగదారుల ఆదరణ పొందాలని పలువురు నాయకులు కోరారు.

## ఏపీలో ఎండలే ఎండలు

**(మొదటి పేజీ తరువాయి)**ఉక్కపోత తీవ్రంగా ఉండనున్నాయి. వేసవి రాకముందే భానుడి భగభగలు మొదలయ్యాయి. ఉక్కపోత నుంచి ఉపశమనం పొందడానికి జనాలు జ్యూస్, కొబ్బరినీళ్లు, శీతల పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకుండా ఎండలో తిరిగితే వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిసున్నారు.జిల్లాలో ఎండ తీవ్రత రోజు రోజుకూ విపరీతంగా పెరుగుతోంది. ఉదయం 9 గంటలు దాటితే బయటికి రాని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మధ్యాహ్నా సమయంలో ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు పేర్కొంటున్నారు. వేసవి కాలం నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉదయం 7.15 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఒంటి పూట బడులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం పాఠశాల విడిచిన తరువాత మధ్యాహ్న భోజనం అందిస్తున్నా.. తిరిగి ఎండలోనే ఇంటికి వెళ్తున్నారు. వేసవికాలం నేపథ్యంలో విద్యార్థులు, యువకులు, వృద్ధులు అనారోగ్యం బారిన పడకుండా పలు రకాల జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

**వడదెబ్బ-లక్షణాలు**

-వడదెబ్బ తగిలిన వ్యక్తికి తీవ్రమైన జ్వరం, తలనొప్పి, బీపీ పడిపోయి కళ్లు తిరిగి పడిపోవడం వంటి లక్షణాలు ఉంటాయి.
- చర్మం ఎర్రబడటం, నాలుకపై తడిఆరిపోతుంది.
- వాంతులు, విరేచనాలయ్యే అవకాశం ఉంది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- వడదెబ్బకు గురైన వ్యక్తిని ముందుగా ఎండలో నుంచి నీడలోకి చేర్చాలి
- ఉప్పు కలిపిన నీటిని, మజ్జిగ, కొబ్బరి నీళ్లు తాగించాలి
- తడివస్త్రంతో చర్మంపై తుడవాలి
- అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే తలకు టోపీ, రుమాలు ధరించాలి. వెంట గొడుగు తీసుకెళ్లాలి. నల్లని దుస్తులు ధరించకూడదు.

## భుకబ్జాలకు కేర్ ఆఫ్ మేడా ఫ్యామిలీ

**(మొదటి పేజీ తరువాయి)**పలు గ్రామా పంచాయతీలో ఉన్న ఉపాధి కూలీలతో చదును చేపించి చెట్లు నాటించి లాభార్జన పొందడంలో మేడా కుటుంబం కు వెన్నతో పెట్టిన విద్యల గత పది సంవత్సరాల లో అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇస్తానుసారంగా అక్రమ భూదందా కొనసాగిస్తూ వచ్చారని, దీనిని ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూకటివేళ్లతో పెక్కులించడం తధ్యమని అన్నారు. అక్రమంగా చేసిన భూకబ్జాలను ఒక్కొక్కటిగా వెలుగు తీసి గత ప్రభుత్వంలో చేసిన అధికార దుర్వినియోగాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని సింగల్ విండో అధ్యక్షుడు పసుపులేటి ప్రవీణ్ అన్నారు. బినామీ పేర్లతో భూములు ఆన్లైన్లో చేయడం జరిగిందని దీనిపై ఇప్పటికే మండల తహసిల్దార్ కి, మరియు రాజంపేట సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని మండలంలో జరిగిన భూ ఆక్రమణలను వెలుగు తీయవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది అని వారు సహకరించి భూకబ్జాదారులను నుండి భూమిని సామాన్య పేద ప్రజలకు అందేలా సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ రాజంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎద్దుల విజయసాగర్, టిడిపి రాష్ట్ర బీసీ కార్యదర్శి తాటి సుబ్బరాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ శివ, సర్పంచులు మోడపోతుల రాము, జంబు సూర్యనారాయణ, టిడిపి నాయకులు శివ పెంచలయ్య, గంధం గంగాధర్, మరియు నాయకులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో 6,7 తేదీలలో నేషనల్ లెవెల్ టెక్నో కల్చరల్ ఫెస్ట్ ఫ్యూజన్



**మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డు లోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో మార్చ్ 6,7 తేదీలలో నేషనల్ లెవెల్ టెక్నో కల్చరల్ ఫెస్ట్ ఫ్యూజన్ 2026 ఘనంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం పేర్కొంది.ఇందులో భాగంగా బుధవారం కళాశాల యాజమాన్యం చైర్మన్ ఆర్.రామ్మోహన్ రెడ్డి,ప్రెసిడెంట్ ఎం.నాగ మల్లారెడ్డి,కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మరియు ప్రిన్సిపల్ డాక్టర్ రాయుడు పేయ్యాల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందులో భాగంగా ఇంజనీరింగ్ విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాల మెరుగుదలకు వేదికగా ఆసక్తికరమైన సాంకేతిక పోటీలు నిర్వహించనున్నారు.ముఖ్యంగా కోడ్ ఫ్యూజన్,హాక్ స్ప్రింట్,పేపర్ ఫ్యూజన్ (టెక్నికల్ పేపర్ ప్రజెంటేషన్),టెక్ టంబోలా,డ్రోన్ అండ్ రోబోటిక్ షో వంటి ఈవెంట్లు విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను వెలికి తీసేలా రూపొందించబడ్డాయన్నారు.ఈ కల్చులర్ ఫెస్ట్‌లో వివిధ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొనవచ్చున న్నారు. ఇలాంటి టెక్నికల్ ఫెస్టులు ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రతిభను మెరుగుపరుస్తాయన్నారు. విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను,ఆవిష్కరణత్మక ఆలోచనలను మరియు సమస్యల పరిష్కార సామర్థ్యాన్ని పెంచుతాయి.కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుతాయి పరిశ్రమలకు అనుగుణంగా విద్యార్థులలో టెక్నాలజీని పెంపొందించడానికి ఈ కల్చరల్ టెక్నో ఫెస్ట్ లు కీలక పాత్ర పోషిస్తాయని డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డి గారు వివరించారు.ఈ నేషనల్ లెవెల్ టెక్నో కల్చరల్ ఫెస్ట్2026లో భాగంగా వివిధ కల్చర్ ప్రోగ్రామ్స్ గ్లామ్ వాక్ (ఫ్యాషన్ షో) రిథమ్,డాన్స్ ఫీవర్,ఓపెన్ మిక్,సాయంత్రం ఏబీఎన్ గ్రూప్ వారి లైవ్ మ్యూజికల్ బ్యాండ్ వంటి కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించబడుతున్నాయి.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదిత్య కళాశాల యాజమాన్యం కోరింది.

## ముఖ్యఅతిథిగా డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల మండలం టేకూరుపేటలో టిడిపి మండల అధ్యక్షుడు నగరి భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ పవిత్ర మాసంలో ఎంతో నిష్ట, నియమాలతో ముస్లిం సోదరులు ఉపవాసాలు ఉంటారు. ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరి సూర్య నారాయణ రెడ్డి పాల్గొన్నారు. టేకూరుపేటలో ఉన్న ముస్లిం సోదరులకు భైరవ ప్రసాద్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. వేసవి కాలం దృష్ట్యా ముస్లిం సోదరులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉపవాస దీక్షలు ముగించాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నట్లు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. వైసిపి నుండి టిడిపిలోకి పలు కుటుంబాలు చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఓబులాపురం రాజశేఖర్ చెరుకూరి రవికుమార్ చెరుకూరి చిన్న వెంకటసుబ్బయ్య కొంకు రాంబాబు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## కోదండరాముని సేవలో మఠాధిపతి

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్:** బ్రహ్మంగారిమఠంలో నూతనంగా నియమితులైన మఠాధిపతులు వీరధర్మజ వెంకటాద్రి స్వామి కుటుంబ సమేతంగా ఒంటిమిట్ట కోదండరాముని దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు

## దుర్గమ్మ ఆలయానికి రూ.లక్ష వితరణ

**- ఆలయ వ్యవస్థాపకుడు ఎం.రవికుమార్ రెడ్డి**



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక సాయినగర్ లో వెలసిన నూతన శ్రీదుర్గమ్మ ఆలయానికి దాత శ్లోక పాఠశాల కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి రూ.లక్ష వితరణ చేసినట్లు ఆలయ వ్యవస్థాపకుడు, జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆయన చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు శ్రీదుర్గాదేవి విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని దుర్గమ్మ కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. అలాగే వేద పండితులతో విశేష, ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశామన్నారు.

## 10న సుగుటూరు గంగమ్మ జాతర



**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 10,11వ తేదీల్లో పట్టణంలో సుగుటూరు గంగమ్మ జాతర జరుగుతుందని, ఈ జాతరకు కర్ణాటక, తమిళనాడు నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీలోని అన్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జమిందార్ మల్లికార్జున్ రాయల్, ఏపీ ఎస్ పి డి సి ఎల్ ఏడి శ్రీనివాసులు, ఆర్ఐ ఫణీంద్ర ఫైర్ ఆఫీసర్ సుబ్బ రాజు అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఐడీబీఐ బ్యాంకు వాటాల ఉపసంహరణ ఆపాలి

**-ఎల్ఐసి ఉద్యోగుల సంఘం**



**కడప సిటీ మేజర్ న్యూస్:** ఐడీబీఐ బ్యాంకు వాటాల ఉపసంహరణ ప్రక్రియను వెంటనే ఆపాలని, బ్యాంకును ప్రైవేటీకరించరాదని లిఎల్ఐసీ ఉద్యోగుల సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి ఒక పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. ఐడీబీఐ సిబ్బంది మార్చి 9, 2026న దేశవ్యాప్తంగా ఒకరోజు నిరాహార దీక్షలు, ఆందోళనలకు అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం పూర్తి మద్దతు తెలుపుతుందని వారు తెలిపారు. 2026-27 బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.80,000 కోట్ల డిస్ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యం పెట్టుకుందని వారు చెప్పారు. ఇందులో ఐడీబీఐ లో ప్రభుత్వానికి, ఎల్ఐసీకి కలిపి ఉన్న 95% వాటాలలో 60.72% వాటాలను అమ్మాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని వారు తెలిపారు. ఎల్ఐసీ నిర్వహణ సారథ్యంలో ఉన్న, లాభాల బాట పట్టిన ఐడీబీఐని పార్లమెంటులో ఇచ్చిన హామీని కాదని ప్రైవేటీకరించాల్సిన అవసరమే లేదని వారు అన్నారు. అనేక ఇన్సూరెన్స్ సంస్థలకు బ్యాంకుల్లో వాటాలు ఉన్నాయని, ఎల్ఐసీకి కూడా ఐడీబీఐలో తన వాటా తగ్గించాల్సిన అవసరం లేదని వారు చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ దేశ హితం కోసం కాదని, ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఐడీబీఐ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

**- నేర సమీక్షా సమావేశంలో ఏఎస్పీ వెంకటాద్రి వెల్లడి**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో ఉన్న అన్ని పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) వెంకటాద్రి పోలీసు అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని డిఎస్పీ కార్యాలయంలో మదనపల్లె,పుంగనూరుచౌడేపల్లి,బి.కొత్తకోట ములకల చెరువు, మదనపల్లె రూరల్,సర్కిల్ సిఐలు,ఎస్ఐలతో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు నెలవారీ నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా పోలీస్ స్టేషన్లలో పెండింగులో కేసుల వివరాలను పరిశీలించారు.వెంటనే ఆ కేసుల పరిష్కారంపై దృష్టి సారించి క్లోజ్ చేయాలని ఆదేశించారు.విధి నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.వచ్చే నెలవారీ సమీక్షలో కారణం లేకుండా ఏవైనా కేసులు పెండింగ్ ఉంటే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ తగు చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం జరగేలా చూడాలని అదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# పీలేరులో లైన్‌మెన్ దివస్ సందర్భంగా 7 మందికి సన్మానం

**పీలేరు మేజర్ న్యూస్:** అంతర్జాతీయ లైన్‌మెన్ దివస్ సందర్భంగా పీలేరు నియోజకవర్గంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన లైన్‌మెన్‌లకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 7న జరుపుకునే లైన్‌మెన్ దివస్ విద్యుత్ శాఖలో పనిచేసే లైన్‌మెన్‌ల గొప్ప సేవలను గుర్తుచేసే ప్రత్యేక రోజు వారి సాహసం, త్యాగాలు గ్రామీణ-పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా, నిర్మాణం, సరఫరా సర్వత్ర్ పనుల్లో ప్రమాదాలను తట్టుకొని వారు చేసే సేవలు చాలా కీలకం అని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు సన్మాన గ్రహీతలు: 1. రవి కుమార్ (గ్రా×, పీలేరు సెక్షన్), 2. రవేంద్ర (గ్రావీ, వయల్పాడు సెక్షన్), 3. రవీంద్ర (గ్రావీ, గర్నిమిట్ట సెక్షన్), 4. రేడెప్ప రెడ్డి (గ్రావీ, గుర్రంకొండ సెక్షన్), 5. నాగర్జున (కలకడ సెక్షన్), 6. నాగభూషణ (గ్రూవీ, పీలేరు రూరల్ సెక్షన్), 7. శేఖర్ బాబు (కలికిరి సెక్షన్).ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీ ఎం.శివయ్య, శ్రీ జి.అమీర్ బాషా, ఎయిడ్ ఇంజనీర్లు శ్రీ రామ్మూర్తి, రాజశేఖర్, ఖాదర్ ఇలాహి తదితరులు హాజరై సన్మానించారు.



# ఇష్టపడి చదివి పబ్లిక్ పరీక్షలు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలి..!

**-ఆర్.ఎస్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు రవిశంకర్ ..**

**-విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ..**



**బద్వేల్ మేజర్ న్యూస్:** ఇష్టపడి చదివి పబ్లిక్ పరీక్షలు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలిఅనిఆర్.ఎస్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు రవిశంకర్ తెలిపారు.గోపవరం మండలం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉన్నత పాఠశాల మహబూబ్ నగర్(ఉర్దూ )నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆర్.ఎస్ ఫౌండేషన్ తరపున గురువారం త్వరలో జరగబోయే పబ్లిక్ పరీక్షలలో భాగంగా ప్యాడ్,పెన్నులు తదితర పరీక్ష సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని ఫౌండేషన్ గౌరవ సలహాదారులు మానుకుంట రవిశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ కష్టపడి చదివి త్వరలో జరగబోయే పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరుకోవాలని విద్యార్థులను ఆకాంక్షించారు. మధ్యలో చదువును ఆపివేయకుండా ఉన్నత విద్య వరకు ప్రతి ఒక్కరూ చదివి ఏదో ఒక రంగంలో స్థిరపడాలని విద్యార్థులను కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేసిన ఆర్.ఎస్ ఫౌండేషన్ సేవలను అభినందించారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సహకారం అందిస్తున్న ఆర్ఎస్ ఫౌండేషన్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఏ జిల్లా గౌరవాధ్యక్షులు కూరాకు రవీంద్ర,మండల ఎన్ టి ఏ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్బరాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు సెల్వరాజ్, గౌస్ బాషా, షఫీహుల్లా, ప్రభాకర్,ఇర్ఫాన్,సాది హున్నిసా,షేర్ ఖాన్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డిపల్లి పంచాయతీని సందర్శించిన ఎంపీడీవో





**కలకడ మేజర్ న్యూస్:** కలకడ మండలంలోని దొడ్డిపల్లి సచివాలయంను కలకడ మండలం ఎంపీడీవో భాను ప్రసాద్ ఈరోజు సందర్శించడం జరిగింది. సచివాలయం పని తీరు, ఇంటిపన్ను వసూళ్లు, U F Sసర్వే పురోగతి సచివాలయం సిబ్బందితో మాట్లాడి తగు సూచనలు ఇవ్వడం ఇచ్చారు. అలాగే దొడ్డిపల్లి నందు N R E G S నిధులతో చేపట్టిన సిసి రోడ్ పనులను పరిశీలించారు. అలాగే దొడ్డిపల్లి నందు జెడ్పీ నిధులతో burrialగ్రౌండ్ వద్ద అంత్యక్రియలకు చేపట్టిన షెడ్ నిర్మాణాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ చక్రపాణి, AE PR(I/C)ప్రణయ్, పంచాయతీ కార్యదర్శి మైసర్, సచివాలయం సిబ్బంది, గ్రామ నాయకులు, కాంట్రాక్టర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గణితం- కృత్రిమ మేధతో భారత ఆర్థిక భవిష్యత్తు నిర్మాణం

### ఏఐను సద్వినియోగం చేసుకుంటేనే దేశాభివృద్ధి: డా. వి. సలీం భాషా



**కడప మేజర్ న్యూస్ :** ఎస్ కెఆర్ ,ఎస్ కె ఆర్ గవర్నమెంట్ ఉమెన్స్ కాలేజ్ (ఆటోనోమౌస్ ) లో బుధవారం "గణితం, కృత్రిమ మేధ మరియు భారతదేశ ఆర్థిక భవిష్యత్తు రూపకల్పన" అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు ఘనంగా నిర్వహిం చబడింది, ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం భాషా ప్రసంగిస్తూ, కృత్రిమ మేధ అనేది రెండు వైపులా పదునున్న కత్తిలాంటిదని పేర్కొన్నారు. దానిని సమాజ హితానికి ఉపయోగిస్తే అభివృద్ధికి దోహదపడు తుందని, కానీ మన మేధస్సును వినియోగించ కుండా గుడ్డిగా ఆధారపడితే సమాజానికి హాని కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గణితం, ఆర్థిక శాస్త్రాల పట్ల పట్టు పెంపొందించుకొని, భారతదేశ అభివృద్ధికి కృత్రిమ మేధను ఎలా సమర్థవంతంగా వినియోగించాలో విద్యార్థులు ఆలోచించాలని సూచించారు. ప్రతి రంగంలోనూ కృత్రిమ మేధ అవ సరమైందన్నారు, సదస్సులో రిసోర్స్ పర్సన్లుగా అమెరికాకుచెందిన ప్రొఫెసర్ ఎం.వి. రమణమూర్తి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (ఇండియన్ స్కూల్ అఫ్ మైన్స్ ) దంబాద్ కు చెందిన ప్రొఫెసర్ పి. శ్రీనివాసరావు, అలాగే= ఇంజనీరింగ్ కాలేజీ కు చెందిన ప్రొఫెసర్ సి. నాగరాజు పాల్గొన్నారు. వారు కృత్రిమ మేధ యొక్క పునాది నిర్మాణం, వ్యవస్థ నిర్మాణ శైలి అభివృద్ధి చెందుతున్న వాస్తవ జీవన అనువర్తనాలపై సమగ్ర వివరణ ఇచ్చారు. నిర్మాణాత్మక రంగాల్లో కృత్రిమ మేధను విస్తృతంగా ఉపయోగించవచ్చని తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపాల్డాక్టర్ఎం.రవికుమార్హాజరయ్యారు, అంతర్జాతీయ సదస్సు కన్వీనర్ డాక్టర్ పి. గురివిరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ ఎం. గురు మోహన్ రెడ్డి, ఐక్యుఏసీ సమన్వయకర్త డాక్టర్ సి.వి. కృష్ణవేణి పాల్గొన్నారు,అధ్యాపకులు,విద్యార్థినీలుపెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేశారు..



# యూనిట్‌పై 13పైసలు తగ్గింపు

- ఏప్రిల్ నుంచి అమలు - కూటమి సర్కార్ వల్లే సాధ్యం
- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్



**కడప రూరల్ మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలతో విద్యుత్ వినియోగదారులకు పెద్ద ఉపశమనం కలిగిందని, ట్రూడౌన్ తేవడంతో యూనిట్ కు 13పైసలుతగ్గి,ఈవెసులుబాటు ఏప్రిల్ నెలనుంచి అమలులోకి రానుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ తెలిపారు. బుధవారం హరిటవర్స్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభత్వం నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ చార్జీలు ప్రజలు భరించలేని స్థాయికి వెళ్ళాయన్నారు. సామాన్య, మధ్యతరగతి వినియోగదారులు మరింతఆర్థికంగా ఇబ్బందులకుగురైయ్యారన్నారు. ప్రజల ఇబ్బందులుగుర్తించిన కూటమిప్రభుత్వందృష్టిసారించి ట్రూడౌన్ అమల్లోకి తెచ్చిందన్నారు. దీంతో యూనిట్ పై 13పైసలు తగ్గిందని ,కూటమి ప్రభత్వం అభివృద్ధి, సంక్షేమం సమపాలల్లో కల్పిస్తున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోతెలుగుదేశంనాయకులుగోపిశెట్టి నాగరాజ, గంధంప్రసాద్, జయరాం,చిట్టెం రామచంద్ర య్య గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీయన్‌జిజిఓస్ ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవము సందర్భముగా మార్చి 8 వ తేదిన జరుగు సందర్భంగా బుధవారం ప్రొద్దుటూరు తాలూకా ఏపీ ఎన్జీఓస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలను జేఏసీ చైర్మన్ మరియు ఏపి ఎన్జిజీఓస్ అసోసియేషన్ అధ్యక్షుడు జె.రామసుబ్బయ్య యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. లెమన్, స్పూన్, మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్‌వార్, త్రో బాల్, హెయిర్‌లో స్ట్రా, స్కిప్పింగ్, కబడ్డీ మొదలగు ఆటల పోటీలు ఎద్దుల వెంకట సుబ్బమ్మ బాలికల హైస్కూల్ పిఇటి బి.లక్ష్మీ దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుజె.రామసుబ్బయ్య మాట్లాడుతూ ఈ పోటీలలో గెలుపొందినవారికి మార్చి 8వ తేదీన జరుగు ప్రపంచ మహిళ దినోత్సవము కార్యక్ర మములో బహుమతులు అందజేయబడుతాయని అలాగే ఆరోజు కార్యక్రమమునకు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతము చేయ వలసిందిగా కోరారు. ఈ కార్య క్రమములో సెక్రెటరీ ఇ. ప్రమీల, అసోసియేట్ ప్రెసిడెంట్ అశోక్‌కుమార్, ట్రెజరర్ సదాశివయ్య,వైస్‌ప్రెసిడెంట్ నాగార్జున, వరప్రసాద్, జెఏసి కో కన్వీ నర్ ఓంకార్, మహిళ జాయింట్ సెక్రటరీసుజాత,మహిళావింగ్ చైర్మన్ వి.అరుణదేవి, కన్వీనర్ యన్.విజయేశ్వరి, సచివాలయఉద్యోగుల అధ్యక్షుడు కె.పీరయ్య ఉద్యోగినులు పాల్గొన్నారు.

# ఉద్యమంలా జనసేన ఉద్యమి



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్:** నియోజక వర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక శివాలయం సెంటర్‌లోబుధవారంచేసారు. ప్రజలుఈయొక్కసభ్యత్వం ఉపయోగించుకోవాలని కోరారు. బుధవారం నుండి 10 వ తేదీ మంగళవారం వరకు శివాలయం సెంటర్ నందు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయబడుతుంది అని తెలిపారు. ఎవరైనా వచ్చి సభ్యత్వం చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు జనసేన నాయకులు రామాజి ప్రసాద్, అక్కిదాసరి రామారావు ఆధ్వర్యంలో శివ కళ్యాణ్ రెడ్డి, మంచి శివకుమార్,సంజీవ్,బాబ్జీ,మాదాసు మురళీ, లక్ష్మణ్ సింగ్, శంకర్, మధు తదితరులుపాల్గొన్నారు. సభ్యత్వం తీసుకోదలచిన వారు క్రింది నెంబర్లకు సంప్రదించవలెనని తెలిపారు 9290000527, 9849931445

# విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి : సిఐ కృష్ణారెడ్డి



**చెన్నూరు మేజర్ న్యూస్ :** విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సిఐ కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం బ్యాడ్ టచ్ గుడ్ టచ్ పై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులోనే విద్యార్థులు మంచిచెడు స్పర్శల గురించి తెలుసుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ఎవరైనా అనుమానాస్పదంగా ప్రవర్తించినప్పుడు వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. తమకు ఎవరైనాఅసౌకర్యంగాఅనిపించిన పరిస్థితుల్లో ధైర్యంగా స్పందించాలని చెప్పారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని హెచ్చరించారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకుంటే రోజువారీ జీవితంలో ఎంతో ఉప యోగపడుతుందని పేర్కొన్నారు. అనం తరం శరీర భాగాలపై బ్యాడ్ టచ్,గుడ్ టచ్ అం శాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్‌నాయక్, పోలీసులు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# శనగల కేంద్రాన్ని సందర్శించిన ప్రతేక అధికారి జి. సతీష్



**తొండూరు మేజర్ న్యూస్ :** తొండూరు మండలంలోని శనగ మరియు కందుల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మండల ప్రత్యేక అధికారి జి తీష్ గారు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి,సందర్శించారు. నేడు తొండూరు మండలంలోని శనగ మరియు కందుల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు కేంద్రంలోని తేమ శాతం చూసే మిషన్ , సంచుల లభ్యత మరియు కొనుగోలు విధానాన్ని పరిశీలించారు అలాగే నాణ్యతా ప్రమాణాలను పాటించి రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని శనగ కనుగోల కేంద్రం ఇంచార్జ్ జి గంగా ప్రసాద్ రెడ్డి మరియు సిబ్బందికి సూచించారు. శనగలు అమ్ముతున్న రైతుల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా రైతులు 2025 రబీ లో జరిగిన కంది పంట షెడ్యూలింగ్ తొందరగా పూర్తి చేసి త్వరలో కందులను కొనుగోలు చేయాల్సిందిగా కోరారు కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారికేరాజు,గ్రామవ్యవసాయసహాయకుడు సతీష్ సిబ్బందిపాల్గొన్నారు

# స్థూలకాయాన్ని అదుపులో ఉంచితే మధుమేహం నివారణ సాధ్యం

### డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి



**చెన్నూరు మేజర్‌న్యూస్:** స్థూలకాయాన్ని అదుపులో ఉంచితే మధుమేహం నివారణ సాధ్యమవుతుందని పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి సూచించారు. ప్రపంచ స్థూలకాయం దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎస్‌పిఎం, నోడల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీజీ వైద్యులు,ఆర్‌హెచ్‌టీసీ డాక్టర్ సాయి చందన,డాక్టర్ వెంకట సుబ్బయ్య,పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం మరియు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. వైద్యులు మాట్లాడుతూ స్థూలకాయం కారణంగా మధుమేహం,గుండె జబ్బులు,కీళ్ల నొప్పులు,రక్తపోటు వంటి అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత మరియు మహిళల్లో స్థూలకాయం అధికమవుతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల



పాటు వ్యాయామం చేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, జంక్ ఫుడ్ మరియు శీతల పానీయాలనుతగ్గించడం ద్వారా బరువును నియంత్రించుకోవచ్చని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకుంటే మధుమేహాన్ని నివారించవచ్చని తెలిపారు. "ఆరోగ్యమే మహాభాగ్యం", "జంక్ ఫుడ్ వద్దు ఆరోగ్యం ముద్దు" వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఆర్‌హెచ్‌టీసీ సిబ్బంది, రిమ్స్ పీజీ డాక్టర్లు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్‌కేఆర్ బాటనీ విద్యార్థుల క్షేత్ర పర్యటనకు విశేష స్పందన

### గణేష్ టింబర్ డిపోలో కలప రకాలపై ప్రాయోగిక అధ్యయనం




**కడప మేజర్‌న్యూస్** : ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బాటనీ విద్యార్థులకు ప్రాయోగిక అవగాహన కల్పించేందుకు కడపలోని గణేష్ టింబర్ డిపోలో విద్యాసంబంధిత క్షేత్ర పర్యటన నిర్వహించారు, విభాగాధిపతి డాక్టర్ పి. సుబ్రహ్మణ్యం పర్య వేక్షణలో 25 మంది విద్యార్థులు పాల్గొని, తమ పాఠ్యప్రణాళికలో భాగంగా సిద్ధాంత జ్ఞానాన్ని పరిశ్రమ అనుభవంతో అనుసంధానించారు, ఈ సందర్భంగా విద్యార్థులు టేకు, వేప, యూకలిప్టస్, గిరిసీన, రావి, నేరేడు, పెల్టోఫారం, నిద్రగన్నేరు వంటి వివిధ కలప జాతులను పరిశీలించారు, కలప అంతర్నిర్మాణాన్ని అర్థం చేసుకునే క్రమంలో గ్రెయిన్ ప్యాటర్న్స్ (నిలువు, వంపు, ఇంటర్‌లాక్డ్), సాంద్రత, టెక్చర్, పెయింటింగ్ మరియు పాలి షింగ్‌కు అనుకూలత వంటి అంశాలపై లోతైన అధ్యయనంచేశారు,అలాగేహార్ట్‌వుడ్ (అంతర్దారు)– సాప్‌వుడ్ (రసదారు) మధ్య వ్యత్యాసం, ఉష్ణ మండల జాతుల్లో వృద్ధి వలయాల ప్రాముఖ్యత, కలప రంధ్రత (పోరోసిటీ) వంటి శాస్త్రీయ లక్షణాలను విశ్లేషించారు, ప్రతి వృక్ష జాతి ఆర్థిక విలువ, నిర్మాణ రంగం, ఫర్నిచర్, ప్లైవుడ్ పరిశ్రమల్లో వాటి వినియోగం వంటి అంశాలపై అవగాహన పొందారు, డాక్టర్ పి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తరగతి గదులకే పరిమితం కాకుండా ఇలాంటి క్షేత్ర పర్యటనల ద్వారా విద్యార్థులకు డెండ్రాలజీపై ప్రత్యక్ష అవగాహన పెరుగుతుందని తెలిపారు, కలప మన్నిక, పురుగులను తట్టుకునే సామర్థ్యం, సీసనింగ్ (కలపను ఆరబెట్టే విధానం) వంటి అంశాలపై ప్రాయోగిక జ్ఞానం భవిష్యత్‌లో వృక్షశాస్త్ర పరిశోధనలు, అటవీ రంగ కెరీర్‌లకు దోహదపడుతుందని పేర్కొన్నారు,ఐపర్యటనలో భాగంగా విద్యార్థులు టింబర్ డిపో సిబ్బందితో పరస్పర చర్చలు జరిపి, కలప గ్రేడింగ్ విధానాలు మరియు వాణిజ్య విలువలపై నోట్స్ తీసుకున్నారు, ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ప్రాయోగిక దృష్టిని పెంపొందించడంతో పాటు, వృక్షశాస్త్రంపై ఆసక్తిని మరింతగాపెంచిందనికళాశాల వర్గాలు తెలిపారు..



# సీతారామ లక్ష్మణ ఉత్సవ విగ్రహాలకు స్వర్ణ కిరీటాలు వితరణ

### పారిశ్రామిక వేత్తలు పుట్టూరెడ్డి. ప్రతాప్ రెడ్డి సతీమణి లక్ష్మీదేవి



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్;** ఒంటిమిట్ట శ్రీకోదండరామ స్వామి దేవా లయంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు పుట్టంరెడ్డి ప్రతాప్ రెడ్డి, సతీమణి లక్ష్మీదేవ సీతారామలక్ష్మణుల ఉత్సవ విగ్రహాలకు స్వర్ణ కిరీటాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు తెచ్చిన కిరీటాలతో ఆలయ ప్రదక్షణ గావించి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ డిప్యూటీ ఈఓ ఎ.శివప్రసాద్‌కు అందజేశారు. వీటి బరువు 2.241 కిలోలు, విలువ రూ. 2.85 కోట్లని టీటీడీ అధికారులు స్పష్టం చేశారు.



# ప్రతి మహిళ అక్షరజ్ఞానం కలిగి ఉండాలి

■ విద్యతోనే దేశా, సమాజాభివృద్ధి సాధ్యం ■ వయోజన విద్యా జిల్లా డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రతి మహిళ అక్షరజ్ఞానం కలిగి ఉండాలని, దీంతో దేశాభివృద్ధితో పాటు సమాజాభివృద్ధి సాధ్యమని వయోజన విద్యా జిల్లా డిప్యూటీ డైరెక్టర్ వెంకట సుబ్బారెడ్డి అన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఫ్రీ ఫైనల్ పరిక్ష కేంద్రాలను పరిశీలించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరాస్యులైన వయోజన మహిళలను అక్షరాస్యులుగా మార్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఉల్లాస్(అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఇన్ సొసైటీ) పథకాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకొని, చద వడం, రాయడం నేర్చుకోవాలని స్వయం సంఘాల సభ్యులకు తెలియజేశారు. చదువు నేర్చుకోవడం, రాయడం వల్ల ఇంటిల్లిపాది ఆహ్లాదకరమైన వసం తం ఏర్పడుతుందన్నారు. ఎంపిడిఓ కుళాయమ్మ మాట్లాడుతూమహిళలందరూ చదువుకొని ఇతరుల నుండి మోసాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని,బ్యాంక్‌లనగదులావాదేవీలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అలాగే మండలం లో 3077 మంది సభ్యులు పరిక్షలు రాశారాని ఎపిఎంవెంకటేశ్వరరావువెల్లడించారు. ఈ కార్యక్ర మంలో సిసిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థినీలకు పరీక్షల మెటీరియల్ పంపిణీ



**రాజంపేట, మేజర్ న్యూస్;** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక గర్ల్ హై స్కూల్ లో దాదాపు 120 మంది విద్యార్థినీలకు పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ పరీక్ష పాడ్.. స్కేల్.. పెన్. పెన్సిల్స్. రబ్బర్.. మెండర్ మొదలగు వస్తువులు పంపిణీ చేసి పరీక్షల్లో ఏ విధంగా ఉత్తమ మార్కులు తెచ్చు కోవచ్చునో లయన్స్ క్లబ్ నాయకులు విద్యార్థినీలకు తెలిపి స్ఫూర్తిదాయక ప్రసంగాన్ని చేసారు..శ్రీయుతులు లయన్ అతిగారి కృష్ణ శ్రీ వేంగిపురం . శ్రీనివాస్..శ్రీ.లక్షాపురం వెంకటసుబ్బయ్య ల సహకారంతో ఈ మెటీరియల్ పంపిణీ చేసినట్లు అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ తెలియచేశారు..10 వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి సెక్రటరీ కృష్ణ కుమార్ శ్రీ అతిగారి కృష్ణ..శ్రీ డాక్టర్ సుధాకర్ శ్రీ గీతాంజలి రమణడాక్టర్ బాలరాజు..డాక్టర్ నవీన్ . శ్రీ .అబ్దుల్లా. శ్రీ వెంకటసుబ్బయ్య..శ్రీ రాజశేఖర్..చక్కటి సూచనలు ఇచ్చి ఆశీర్వదించారు.

# లేబాకలో ఘనంగా పయ్య దూడల ప్రదర్శన

■ రైతులకు లింగ నిర్ధారిత వీర్యంపై అవగాహన ■ పశుసంవర్ధక శాఖ ప్రత్యేక కార్యక్రమం



**వల్లూరు మేజర్‌న్యూస్** : మండల పరిధిలోని లేబాక గ్రామంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పయ్య దూడల ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది, ఈ కార్యక్రమంలో మొత్తం 48 పయ్య దూడలను ప్రదర్శించారు, ప్రతి దూడకు ఎలికపాముల నివారణ మందు తాగించగా, దూడల యజమాను లకు మినరల్ బ్లాక్స్ మరియు ఎదుగుదలకు అవసరమైన పోషక మందులను పంపిణీ చేశారు, కార్యక్రమాన్ని కమలాపురం, కడప డివిజన్ సహాయ సంచాలకులు డాక్టర్ ఉత్తయ్య ప్రారంభిం చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూడల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముర్రు పాలు తాపే సరైన విధానం, సాధారణంగా వచ్చే వ్యాధులు వాటి లక్షణాలపై రైతులకు వివరించారు, పయ్య దూడల పెంపకం ద్వారా రైతులకు కలిగే ఆర్థిక లాభాలను వివరించారు, అనంతరం పశువైద్యాధికారి డాక్టర్ మాధవ రెడ్డి మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యం వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు, రైతులు ఈ సాంకేతికతను విరివిగా వినియోగించు కోవాలని సూచించారు, కడప జిల్లా డీఎల్‌డీఏ డాక్టర్ కే. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పశువులలో మెరుగైన యాజమాన్య పద్ధతులు అనుసరించడం ద్వారా సంవత్సరానికి ఒక దూడ పొందే లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు, ప్రభుత్వం లింగ నిర్ధారిత వీర్యానికి రూ. 1350 ధర నిర్ణయించగా, అం దులోరూ. 1200 సబ్సిడీగా ప్రభుత్వం భరిస్తోంది. రైతు కేవలం రూ. 150 మాత్రమే చెల్లించి ఈ సదుపాయాన్ని పొందవచ్చని అధికారులు తెలి పారు, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, డాక్టర్ మారుతి ప్రతాప్ రెడ్డి పశువుల్లో వచ్చే సాధారణ వ్యాధులు మరియు వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు, కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు..



# టిడిపి పట్టణాధ్యక్షుని ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు

### – కేక్ కట్ చేసి సంబరాలు

**వేంపల్లె మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ వేంపల్లె పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగానిర్వహించారు.బుధవారం స్థానికఆ పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేక్ ని పంచి పెట్టి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నామా వేమకుమార్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి,బలోపేతానికి కృషిచేస్తూ ప్రతికార్యకర్తకు అం డగా నిలుస్తున్న కన్వీనర్ రామమునిరెడ్డి జన్మదినవేడుకలను కార్యకర్తల మధ్య ఏర్పాటుచేయడం సంతోషాన్ని కలిగించిందన్నారు.అలాగే మండలాభివృద్ధికీ ఎనలేనిసేవలుఅందిస్తున్నారన్నారు.ఇలాంటివిమరెన్నో జరుపుకోవాలని ఆకాం క్షించారు.కార్యక్రమంలోనాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



# బీటెక్ రవి ప్రోత్సాహంతోనే లక్ష్యాన్ని సాధించాం

### పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్

**పులివెందుల మేజర్ న్యూస్** : గడిచిన మూడు సంవత్సరాల నుంచి పులివెందుల మార్కెట్ యార్డ్ అంటే మనకు ఒక టార్గెట్ నిర్దేశిత టార్గెట్ ఇచ్చి ఉంటారు. దాన్ని గత మూడు సంవత్సరాల్లో చేరుకోలేకపోయినారు. మనం ఈ సంవత్సరం చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మనం ఈరోజుటికి ఒక కోటి ఎనిమిది లక్షల 1500 రూపాయలు మన టార్గెట్ ను మనం రీచ్ కావడం జరిగింది. దీనికి మనం రీచ్ కావడానికి ప్రధాన కారకులు మన ఇంచార్జ్ బీటెక్ రవి సహకారం ఎంతో ఉంది. ఎందుకంటే ఒకానొక సందర్భంలో కూర్చొని మాట్లాడేటప్పుడు ఆయన నన్ను అడగడం జరిగింది. అంటే మీకు ఇంత టార్గెట్ అనేది ఇచ్చి ఉంటారు కదా మీరేమన్నా ఎంత దగ్గర అని అడగగా గడిచిన మూడు సంవత్సరాల నుంచి కాలేదన్నా ఈ సంవత్సరం అయ్యేదానికి ప్రయత్నం చేస్తాం అన్నారు , నువ్వు కచ్చితంగా టార్గెట్ రీచ్ అయినప్పుడే నువ్వు పని చేసినట్టు అని ఆయన మాకు చెప్పడం. జరిగింది.అభివృద్ధి పరంగా ఏ విధమైన సహకారం కావాల్సి ఉంటే నా నుంచి నీకు సంతృప్తిగా లభిస్తుందని ఆయన చెప్పడం. దానికి అనుగుణంగానే ఈరోజు మనం ప్రతి ఒక్క విషయంలో అంటే చెక్ పోస్టులుగాని, ఎన్ఎస్ఎల్ వాళ్ళ దగ్గర నుంచి గాని ప్రతిదీ మనం చేసి ఈరోజు జిల్లాలో నెంబర్ వన్‌గా మనం టార్గెట్ రీచ్ కావడం జరిగింది. మనం 35 మార్కులతో



పాస్ కాలే, డిస్టింక్షన్ లో పాస్ అయినాం. దానికి చెప్పుకునేదానికి గౌరవ కలెక్టర్ కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి ఆయన సలహాలు సూచనలు తీసుకొని, అదేవిధంగా గౌరవ మార్కెటింగ్ శాఖ కమీషనర్ విజయ సునీత కూడా ఎప్పటికప్పుడు మనం ఏం చెప్పినా కూడా దానికి సహకరించి ఈ విధంగా మనం ముందుకెళ్లేదానికి ఆమె కృషి కూడా ఉంది. అదేవిధంగాజిల్లాలోఉన్నటువంటిఅధికారులు కూ డా జెడిగాని డిడి గాని ఏడిఎం గాని మా సెక్రటరీ గానిఅందరిసహకారంవాళ్ళుకాకుండా మా సిబ్బ ందికూడావాళ్లకుకూడాప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు

# ట్రిపుల్ ఐటీలో ఆధ్యా హ్యాకథాన్

– నగదు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం



**వేంపల్లె మేజర్ న్యూస్:** ఆర్జియూకేటీ పరిధిలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ లో ఆధ్యా హ్యాకథాన్-2026 ని నిర్వహించారు. బుధవారం సిఎస్సి విభాగం హెచ్ఓడి డా.రత్నకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 50 పైగా వివిధ టీమ్స్ పాల్గొన్నాయి. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా హజరై విధ్యార్థులను ప్రోత్సాహం అందించారు. తమ ఏఐ ప్రతిభ పట్ల మెచ్చుకున్నారు. హ్యాకథాన్ లో గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేశారు. సిఎస్సి విభాగం పూర్వ విద్యార్థులు ప్రవీణ్, శివప్రసాద్ లు ఈ నగదు బహుమతి అందించడం పట్ల డా.రత్నకుమారి అభినందించారు.

# మా ఊరికి రోడ్డు వేయండి



**చాపాడు మేజర్‌న్యూస్ :** కడప జిల్లా చాపాడు మండలం ఎన్. ఓబాయపల్లి గ్రామ పంచాయతీ తిప్పి రెడ్డి పల్లి గ్రామానికి రోడ్డు వేయాలని మహిళలు విద్యార్థులు బురదలో మోకాళ్లపై నిల్చొని వినూత్న నిరసన వ్యక్తం చేశారు. రహదారిపగలగొట్టినెలలుగడుస్తున్నమరమ్మతులుచేపట్టకుండా వదిలేయడంతో బురద నీటితో నిండిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు.దారి అధ్వానంగా ఉండడంతో ఊరిలోకి అంబులెన్స్ రావడానికి కూడాఅవకాశంలేదని,అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులుఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ఇప్పటికైనాఅధికారులు తక్షణమే స్పందించి రహదారి నిర్మాణం చేపట్టాలని విద్యార్థులు మహిళలు కోరారు

# పురాతన అక్కదేవతల గుడి వద్ద మళ్లీ తవ్వకాలు పూజలు



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరులోని నూనె విత్తల కర్మాగారం వెనుక భాగంలో ఉన్న అక్కదేవతల గుడి వెనక శివలింగం వద్ద గుప్తా నిధులు కొరకై గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు జరిగిపిట్లు కొద్దిరోజుల క్రితం స్థానికులు గుర్తించారు. పురాతన గుడి అయినటువంటి అక్కదేవతలకు నిత్యంపూజలుచేస్తుండగాఈమధ్య కాలంలో ఈ గుడి పూజలకు నోచుకో లేదు ఇప్పుడు మళ్లీ అక్కడ తవ్వకాళ్లతో పాటు రాత్రిసమయంలోఏదో పూజలు చేస్తున్నట్లు తెలుస్తుంది.పురాతన గుడి అయినటువంటి ఈ గుడిలో నిత్యం పూజలతో పాటు నాగుపాము కూడా నిత్యం ఉంటుందని అయితే ఇప్పుడు ఈ దృశ్యాన్ని చూసినటువంటి చుట్టూ పక్కల వారు భయందోళనకు గురవుతున్నారు.



# మాజీ సీఎం జగన్ విధానాలతో రాయలసీమకు తీవ్ర అన్యాయం

– టిడిపి పట్టణ అధ్యక్షులు నాదెళ్ల అరుణ్ తేజ విమర్శలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాయలసీమ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు దృఢసంకల్పంతో పనిచేస్తున్నారని మదనపల్లె తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు నాదెళ్ల అరుణ్ తేజ పేర్కొన్నారు.బుధవారం స్థానిక రాజంపేట పార్లమెంట్ టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు రాయలసీమకు న్యాయం చేయని నాయకులు ఇప్పుడు హక్కుల పేరిట సభలు నిర్వహించడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమేనని ఆరోపించారు.వై.ఎస్ జగన్ హయాంలో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 198 సాగునీటి ప్రాజెక్టులకు ప్రీ-క్లోజర్ ఇస్తే,వాటిలో 102 ప్రాజెక్టులు రాయలసీమలోనే ఉన్నాయని గుర్తు చేశారు.డ్రిప్ ఇరిగేషన్ రద్దు చేసి రైతులకు తీవ్ర నష్టం కలిగించారని విమర్శించారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపట్టి ప్రజలను తప్పుదారి పట్టించారని తెలిపారు.201419 మధ్య టీడీపీ ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టులపై రూ.12,441 కోట్లు ఖర్చు చేయగా,వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.2,011 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని వివరించారు. పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు మళ్లించి,శ్రీశైలంలో నీటిని ఆదా చేసి రాయలసీమకు అందించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.రాయలసీమ కరువును తరిమికొట్టేలా టీడీపీ కట్టిన,తెలుగు గంగ,హంద్రీ – నీవా,గాలేరు నగరి,సోమశిల, స్వర్ణముఖి, పోతిరెడ్డిపాడు,ముచ్చుమర్రి ప్రాజెక్టులు సీమకు వరాలయ్యాయన్నారు.మరి సీమకు నువ్వేమి చేశావ్ జగన్ రెడ్డి అని ప్రశ్నించారు.ప్రాజెక్టు గేట్లకు కనీసం గ్రీజు పెట్టలేకపోయావని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి పట్టణ జనరల్ సెక్రటరీ రామాంజ నేయులు, ఏఎంసి డైరెక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి,టౌన్ సెక్రటరీ శంకర,శ్రీనివాసులు,శ్రీరాములు,తెలుగు యువత నాయకులు ప్రణయ్ రాయల్,నాయకులు కలిశం ప్రకాష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక ఎంపికల్లో పీలేరు ఏవిఆర్ విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు పట్టణంలోని ఏ.వి.ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు 2025సంవత్సరానికిగానునిర్వహించిన ప్రతిష్టాత్మక పోటీలలో విశేష ప్రతిభ కనబరచి పాఠశాలకు గౌరవం తీసుకొచ్చారు.5వ తరగతి విద్యార్థి సాసి చరణ్ 2025 సంవత్సరానికి నిర్వహించిన సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. కృషి, పట్టుదలతో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శకతతో ఈ విజయాన్ని సాధించినట్లు పాఠశాల వర్గాలు తెలిపారు.అలాగే 9వ తరగతి విద్యార్థులు పి. నాసర్ మరియు ఎస్. ఉస్మాన్ ప్రతిష్టాత్మక ఇన్స్పైర్ మనక్ అవార్డ్స్ 2025కు ఎంపిక కావడం విశేషం. వారి వినూత్న ఆలోచనలు, సృజనాత్మక ప్రాజెక్టులు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పి.బి. శోభ ప్రకాష్, సైన్స్ ఉపాధ్యాయులు అంజలి, సోము మరియు విజేతలైనవిద్యార్థులనుఅభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయాలతో ఏ.వి.ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రతిష్ట మరింత పెరిగిందని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో తప్పులు చూపినా, ఫిర్యాదులు చేసినా పేదల గోడు పట్టించుకోనెదెవరు ?

కూటమి ప్రభుత్వంలో నైనా వారి తప్పులను నిలువరించేనా ?



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో వెల్లువగా తప్పులు చేస్తూనే ఉన్నారు.కాని పల్లెల్లో ఉన్న బాధితులకు న్యాయం జరుగుతుందని ఎవరూ కూడా చెప్పేవారు లేరు.ప్రభుత్వ డబ్బులు ఖర్చు చేసి, అన్ని విధాలా యధావిధిగా సాగుతోన్నాయని ఎంపిడిఓ,ఏపిడి సంబంధిత అధికారులు ఒక పాజిటివ్ సర్టిఫికెట్ ఇవ్వడం పరిపాటిగా మారింది. ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు సంబంధిత అధికారులు యదావిధిగా తప్పులు చేస్తూనే ఉన్నారు.పల్లెప్రజల నుంచి మోసపూరితంగా వారి పేర్లను ఉపయోగించుకుని వారి కడుపుల కొట్టి దోచుకుంటున్నారనికొంతమందిస్థానికులు ఆరోపిస్తున్నారు. పేరు కేమో సామాజిక తనిఖీ , అంతా మోసమే జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.గత రెండుసంవత్సరాలుగాఅనంతరాజుపేట, నారాయణ రాజుపోడు గ్రామస్తులు సాక్ష్యాలతో సహా ఫిర్యాదులు చేస్తున్నా ఇంతవరకూ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పై ఎటువంటి చర్యలు తీసుకపోవడం నిలువ దోపిడీకి నిదర్శనం అని అంటున్నారు. భార్యకు ఒక ఉపాధి కార్డు, భర్తకు ఒక ఉపాధి కార్డు ఉండటం విశేషం.8 మందికి ఒకే కార్డు ఉంటే అది ఘోరంగా పరిగణించిన కోడూరు ఉపాధి గత ఏపిఓ ఇది దర్మమంటారా , దానిని సంబంధిత అధికారులు ఇంతవరకూ ఎవరూ కూడా పట్టించుకోలేదని స్థానికులు అంటున్నారు. దేవత శ్రీ శ్రీ రామాలమ్మ కాలువ నుండి దాదాపు 1000 మీటర్ల పైగా పని చేసిన విధంగా, బిల్లులు చేయించుకోవడం మరి మోసం కాదా, ఇంకా వాటిపై చర్యలేవీ అని, సామాజిక తనిఖీల్లో 2025 సంవత్సరంలో ఫిర్యాదులు చేసినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు చెబుతున్నారు.ఇలాంటి సామాజిక తనిఖీలు చేస్తే ఎంత చేయకపోతే ఎంత అని ఇవి లేకపోతే ప్రభు త్వ ఖర్చులు మిగులుతాయని, అంటూ పేరు గొప్ప, ఊరు దిబ్బ అనే సామెత గుర్తుకువస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు.గతంలో మామిడి, జామ చెట్లు వేసిన రైతులకు, నీటి బిల్లులు పెట్టక ,అటు ప్రభుత్వ డబ్బు, సామాన్య రైతులకు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని పంచాయతీకి చెందిన రైతులు ఆవేదన వెలిబుచ్చారు.

# రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోను

టీడీపీ నాయకుడు జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :** రైతు సోదరులు కొన్ని విషయాలు తెలుసు కోవాలని, వారికి అన్యాయం జరుగుతోందని, రాజకీయ నాయకులు కూడా ఆలోచన చేయాలని తెలుగు దేశం పార్టీ నాయకుడు డాక్టర్ జి వి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం వైఎంఆర్ కాలనీలోని ఆయన కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. 5300 శనగకు మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని టిబి రోడ్డులోని మార్కెట్ యార్డు నంద ముగ్గురు వ్యక్తులు 50రూపాయలు అదనంగా శనగ మూటకు 200 వసూలు చేస్తున్నారని ఆరోపిం చారు. కానీ ఇందుకు 45 రూపాయలు మాత్రమే చెల్లించాలని అన్ని రకాల చార్జీలు కలిపి సుధాకర్, గౌస్అనే వారు రైతులు కష్టపడి పంటను పెంచితే బ్రోకర్లు రైతు కష్టాన్ని పీల్చుతున్నారని దుయ్య బట్టారు. సంచిలో 50కేజీల మూటకు 500 నుండి 600 గ్రాములు అధికంగా వేసుకుంటారు కానీ ఇక్కడ 2.5 కెజిలు శనగలు ఎక్కువ వేసుకుం టున్నారని దీంతో 260రూపాయలురైతుకునష్టం వాటిల్లుతోంది అన్నారు.మార్కెట్ యార్డు చైర్మన్ నిద్రపోతున్నారా లేక వాటాలు పంచుకుం టున్నారా అని ప్రశ్నించారు. మేము అధికార పార్టీ నాయకులం అని అధికారులను బెదిరిస్తున్నారని సెస్ ఎగవేతకు పాల్పడుతున్నారని, రసూల్ గౌస్ నేడు చెట్టు పేరు చెప్పి కాయలు అందుకొనే స్థితికి వచ్చారని తెలిపారు. రైతులకు సమస్యలు ఎదురైతే నన్ను సంప్రదించండి అని కోరారు. ఎమ్మెల్యే వరదకు ఈ విషయాలు తెలియవు అని అభిప్రాయపడ్డారు. సుధాకర్ కు నేను స్వయంగా కాల్ చేశాను, డబ్బులు తీసుకోకుండా ఎలా పని చేస్తాం అని సమాధానం ఇచ్చాడన్నారు. రైతు కష్టం తెలిసిన వ్యక్తి నేడు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే గా ఉన్నారు. అలాటి ప్రొద్దుటూరులో రైతులకు అన్యాయం జరుగుతోందని ఈవిషయం పై అధికారులకు మంత్రికి ఫిర్యాదు చేశానని తెలిపారు. టిడిపి పార్టీకి చెడ్డ పేరు తెస్తే సహించనని ఇది ఆఖరి హెచ్చరిక రైతుల దగ్గర అన్యాయంగా తీసుకున్న డబ్బులు వాపస్ ఇవ్వాలని కోరారు. ఎందుకు 200 ఇవ్వాలి అని అడిగిన రైతులను యార్డు లోకి రానివ్వడం లేదన్నారు. డబ్బులు వసూలు వీడియో, ఆడియో రికార్డులు నా దగ్గర ఉన్నాయని వివరించారు.

# అవయవదానం పై అవగాహన



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :** అవయవదానం పై ప్రజలకు అవగాహన అవసరం అని ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక ఐఎంఏ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అవయవదానం పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈనెల 8వ తేదీ ప్రొద్దుటూరు లో ఐఎంఏ, ప్రొద్దుటూరు డాక్టర్ల సహకారంతో కొవ్వూరు గ్రాండ్ అధినేత కొవ్వూరు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక జమ్మలమడుగు రోడ్డు లోని మార్కెట్ యార్డ్ నుండి ఐఎంఏ భవనం వరకు తొలిసారి అవయవ మార్పిడి చేసిన వ్యక్తి మహాదేవుడని, వినాయకుడికి శిరస్సు మార్చారని, 17వ శతాబ్దంలో ఈజిప్ట్ లో, 19వ శతాబ్దంలో కిడ్నీ, కాలేయ మార్పిడి జరిగాయని వివరించారు. కాగా అవయవ దానం చేసేందుకు ఇటీవల కాలంలో చాలామంది ఆసక్తితో వున్నా చేసే మార్గం తెలియదని, ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమ నిర్వహణ ప్రశంసనీయమన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు కొవ్వూరు రమేష్ రెడ్డి మాట్లాడుతూ 2003లో తనకు లివర్ మార్పిడి జరిగిందని, 2007లో కిడ్నీ మార్పిడి జరిగిందని వివరించారు. తనకు కాలేయం అందించిన యువతి జ్ఞాపకార్థం ట్రస్ట్ ఏర్పాటు చేసి మహిళలకు తక్కువ వడ్డీ రుణాలు, కుట్టు మిషన్ల పంపిణీ, పలు అవగాహన కార్యక్రమాలు చేశానని, గత సంవత్సరం 3కె, 5కె రన్ నిర్వహించామని, ఈ సంవత్సరం ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. అవయవ దానం చేయదలచిన ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఫాం లో సంతకం చేయాలని కోరారు. అనంతరం ఐఎంఏసెక్రటరీ డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అవయవ దానానికి ముందుకురావాలని సూచించారు. అవయవదానం చేసే వారికి ప్రభుత్వం తరపున ప్రోత్సాహం వుంటుందనితెలిపారు.కార్యక్రమంలోఐఎంఏట్రెజరర్ డాక్టర్ సురేష్‌శ్రీనివాస్,డాక్టర్ త్యాగరాజ రెడ్డి పాల్గొన్నారు.

# కులాల ప్రస్తావన హేయమైన చర్య

– వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మాడిశెట్టి శివకుమార్




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** రాష్ట్ర శాసన మండలిలో బుధవారం మంత్రి అచ్చం నాయుడు కులాల ప్రస్తావన తేవడం సిగ్గుచేటని, ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేక అప్రజాస్వామికంగా మాట్లాడటం దారుణం అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మాడిశెట్టి శివకుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తో పాటు సాక్షాత్తు మండలి చైర్మన్ లను కులం పేరిట ప్రస్తావించి ప్రజాస్వామ్యానికి ,రాజ్యాంగ విలువలకు పాలకులు, పాతర వేయడం ఏ మేరకు సభబో కూటమినేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆటో వైయస్సార్ గాని ఇటు వైయస్ జగన్ గాని ఏనాడు కులాల ప్రాతిపదికన చేసిన దాఖలాలు లేవని కుల, మత, ప్రాంతాలను చూడకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వారి ఇద్దరికే దక్కుతుందని గుర్తు చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తిరుమల కొండను ఏడుకొండలుగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నిజాన్ని విస్మరిస్తూ నేటికీ రెండు కొండలు అంటూ విష ప్రచారం చేయడం కూటమినేతల మూర్ఖత్వానికి పరాకాష్ట అని ఎద్దేవా చేశారు. తెలుగు ప్రజలు చిరకాలం గుర్తించుకునేలా అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైయస్సార్ కే దక్కుతుందని గుర్తు చేశారు. 108, ఆరోగ్యశ్రీ, ఫీజు రిమెంబర్ మెంట్స్, వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలకు ఆజ్యుడని కొనియాడారు. వైయస్ జగన్ సైతం తన ఐదు ఏళ్ల పదవీకాలంలో సాధించిన అభివృద్ధి అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు నేడు కనిపించకుండా పోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు జగన్ పాలనను గుర్తుకు తెచ్చుకుంటూ కూటమికి ఎందుకు అధికారాన్ని అప్పగించామా అనే ఆలోచిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోనే కూటమి ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలకు తీరని మోసం చేయడాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని విజ్ఞప్తి చేశారు. హిందువుల మనోభావాలతో ఆటలాడుకుంటూ రాక్షస ఆనందం పొందుతున్న కూటమినేతలకు భగవంతుడు2029ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పడం ఖాయం ఆయన స్పష్టం చేశారు. మంత్రి అచ్చం నాయుడురాజ్యాంగంమీదప్రమాణం చేసి మంత్రిగా బాధ్యతలుస్వీకరించినవిషయాన్ని విస్మరించి దేవాలయంవంటిచట్టసభలో అలవోకగా అసత్యాలు వల్లేవేయడందారుణమన్నారు. ఇప్పటికైనా కూటమి పాలకులు తిరుమల లడ్డు వ్యవహారంలో తమ అసత్యఆరోపణలను వాపసు తీసుకుని దేవదేవునికి క్షమాపణ చెప్పాలని మాడిశెట్టి డిమాండ్ చేశారు.

# మిట్స్ వర్శిటీలో ఐ.ఎస్.టి.ఈ వారి ఆధ్వర్యంలో ప్రొఫెషనల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం

– హాజరైన బైట్స్ ఇండియా కంపెనీ ఫౌండర్,సిఈఓ కార్తీక్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం వారు మిట్స్ ఐఎస్టిఈ స్టూడెంట్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో బుధవారం కంప్యూటర్ ప్రోగ్రామింగ్ మరియు విశ్లేషణాత్మక నైపుణ్యాలపై ప్రొఫెషనల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నైకి చెందిన బైట్స్ ఇండియా కంపెనీ ఫౌండర్ అండ్ సి.ఈ.ఓ ఈ.కార్తీక్ మరియు టెక్నికల్ డైరెక్టర్ బి.సాయి కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులకు కోర్ ప్రోగ్రామింగ్ మరియు విశ్లేషణాత్మక నైపుణ్యాల అభివృద్ధి ఎంతో ముఖ్య మని అన్నారు. సి,సి,జావా,పైథాన్ వంటి ప్రోగ్రా మింగ్ భాషల్లో బలమైన అవగాహన కలిగి ఉం డటం ద్వారా విద్యార్థులు ఏ కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్నైనా సులభంగా నేర్చుకోగలరన్నారు. కంపెనీలు ఉద్యోగ నియామకాల్లో లాజికల్ థింకింగ్, సమస్యలను విశ్లేషించే సామర్థ్యం మరియు కోడింగ్ నైపుణ్యాలను ప్రధానంగా పరిశీలిస్తాయన్నారు. విశ్లేషణాత్మక నైపుణ్యాలు సమస్యలను చిన్న భాగాలుగా విభజించి సరైన పరిష్కారం కనుగొనే సామర్థ్యాన్ని పెంచుతాయని,టెక్నికల్ ఇంటర్వ్యూలలో కోడింగ్ దశలు మరియు అప్టిట్యూడ్ పరీక్షల్లో విజయం సాధించడానికి ఇవి ఎంతో అవసరమని తెలిపారు. ప్రాక్టికల్ పరిజ్ఞానం,ప్రాజెక్ట్ అనుభవం టీమ్‌వర్క్ నైపు ణ్యాలు కూడా ఉద్యోగ అవకాశాలకు కీలకమన్నారు. అందువల్ల ఇంజి నీరింగ్ విద్యార్థులు చదువుతో పాటు కోడింగ్ సాధన, లాజికల్ ప్రాక్టీస్ రియల్ టైమ్ ప్రాజెక్ట్‌లపై దృష్టి సారించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ ఎమ్.శ్రీదేవి,అసిస్టెంట్ డైరెక్టర్ – ఇండస్ట్రీ రిలేషన్స్ డాక్టర్ పి.ఎమ్ బాలాజీ,కో – ఆర్డినేటర్స్ డాక్టర్ జి.అరుణ్ కుమార్,డాక్టర్ ఆర్.సుధాకర్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఫిమేల్ సీనియర్ కేటగిరీలో రన్నింగ్ సాధించిన వర్షినికి బహుమతి అందజేసిన ధ్వజారెడ్డి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** బైరాగి పెట్టెడ వద్ద శ్రీష్ మందిరం, పేరెంట్స్ అసోసియేటెడ్ చిల్డ్రన్స్ పిఏసి నందు రైల్వే కోడూరు మండలం బుడుగుంట పల్లి పంచాయతీ సర్పంచ్ దార్ల చంద్రశేఖర్ మనవరాలు వర్షినికి ఫిమేల్ సీనియర్ కేటగిరీ లో 3 కేజీస్ షార్ట్ ఫుడ్ 2వ స్థానం , 200 మీటర్స్ రన్నింగ్ 3వ స్థానం నిలిచిన సందర్భంగా బుధవారం ఉదయం వర్షినికి వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం, బహుమతిని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత దృపథంతో ఈ సంస్థ నడపడం గొప్ప సేవ అని సంస్థ నిర్వాహకులను అభినందించి, ఈ సంస్థ నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దార్ల చంద్రశేఖర్, బుడిగి శివయ్య, హరి క్రిష్ణ రెడ్డి, ఆర్ వి రమణ, చంగల్ రెడ్డి, గోపి, మణి రాజు, రమణయ్య సుబ్బయ్య ఎంపిటిసి షఫీ, కృష్ణ రెడ్డి, ఓబుల్ రెడ్డి, బత్తల సుబ్రహ్మణ్యం, రమణ రెడ్డి,షఫీ, బత్తల మణి , తదితరులు పాల్గొన్నారు.



# పన్ను వసూలుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

పంచాయతీ అభివృద్ధి చెందాలంటే ఆదాయ వనరులు ముఖ్యం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పన్ను వసూలు చేయడమే అధికారులు మొదటి ప్రాధాన్యతగా భావించి ఆ దిశగా పనిచేయాలని బద్వేల్ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి వెంకట శేషయ్య పేర్కొన్నారు. బుధవారం శ్రీ శక్తి భవన్లో ఆయన మండలంలోని పంచాయతీ అభివృద్ధి అధికారులు సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇంటి పన్ను వసూలు చేయడంలో ప్రగతి సాధించాలని సూచించారు. రంగ సముద్రం, పోరుమామిళ్ల పంచాయతీలలో పన్ను వసూలు కొరకు 8 టీముల వంతున నియమించి ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నామని వివరించారు. 100% పూర్తి అయ్యేంతవరకు ఈ డ్రైవ్ కొనసాగుతుందని చెప్పారు. ప్రతిరోజు 500000/- వసూలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. పంచాయతీ అభివృద్ధి చెందాలంటే ఆదాయ వనరులు ముఖ్యమని ఆ దిశగా అధికారులు కృషి చేయాలని కోరారు. వీటితోపాటు ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలు ఇతర పనులను లక్ష్యాలకు అనుగుణంగా చేరుకోవాలని చెప్పారు. ఇంటి పన్ను 100% చేరుకునే వరకు పంచాయతీరాజ్ శాఖ సిబ్బందికి సెలవులు కూడా రద్దు చేశారని వివరించారు. ప్రతి ఒక్కరూ కృషి చేసి లక్ష్యాన్నిచేరుకోవాలనిసూచించారు. అంతకుమునురంగసముద్రం పంచాయతీకి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలకు ఇంటి పన్నుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# జీవిత అభివృద్ధి, అవకాశాలు సవాళ్లపై ఆధారం

– జెఎన్యూ ప్రొఫెసర్ డా.పువ్వాడి వేణు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** విద్యార్థుల జీవిత అభివృద్ధి, అవకాశాలు సవాళ్లపై ఆధారపడి ఉంటుందని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జెఎన్యూ) న్యూఢిల్లీ, ప్రొఫెసర్ డా.పువ్వాడి వేణు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా, వృత్తిపరమైన అవకాశాలు, అభివృద్ధి, సవాళ్లపై అవగాహన కల్పించారు. అలాగే స్థానిక కళాశాల అధ్యాపకుడు డా.బాలకొండ గంగాధర్ మాట్లాడుతూచరిత్రచదివినవిద్యార్థులకుఅనేక అవకాశాలు ఉన్నాయని, కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలునిర్వహించే పోటీపరిక్షల్లోవిజయాన్ని సాధిస్తారని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌నాగేంద్ర, వైస్‌ప్రిన్సిపాల్ డా. సతీష్, డా.రామకృష్ణ, డా.ఓబుల్ రెడ్డి, అరవింద్, పిడి తేజేంద్ర పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి

– ఎంపీడీవో సుబ్బారెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో సభ భోనంలోజరిగిన క్షేత్ర సహాయకుల సమీక్షా సమావేశంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ప్రతి గ్రామ పంచాయతీలో లక్ష్యం మేరకు శ్రామికుల సమీకరణ తప్పకుండా చేయాలని తెలిపారు,100 రోజుల కు దగ్గరగా ఉండే కుటుంబాల వారికి పని కల్పించి,100 రోజులు పూర్తి చేయాలని తెలిపారు. మినీ గోకులలు మంజూరు చేసిన పనులు అన్ని పూర్తి చేయాలని తెలిపారు.త ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపిఓ లక్ష్మీ నారాయణ, ఈసి ఇందిరా ప్రియంక, సాంకేతికసహాయకులు,క్షేత్రసహాయకులు,కంప్యూటర్ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

# లక్ష్మీ పాలెంలో కను రమణీయంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి కల్యాణం

■ ఏనుగు వాహనంపై శ్రీనివాసుడు భక్తులకు దర్శనం ■ స్వామివారిని దర్శించుకునేందుకు వేల సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేలు మండలంలోని లక్ష్మీపాలెం గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీవారు భక్తులకు దర్శనమిచ్చారు ఆలయ కమిటీ వారు భక్తుల దర్శన అనంతరం గ్రామోత్సవాన్ని మంగళ వాయిద్యాల నడుమ వైభవోపేతంగా నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చి ఆలయంలోని శ్రీవారి మూలవిరాటును దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో కొలువు దీరిన పలు ఆలయాలను సందర్శించి స్వామి దర్శనం చేసుకున్నారు రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్న బద్వేల్ పెద్ద చెరువును సందర్శించి న ప్రజలు మట్టి రాజుల కాలంలో నిర్మించిన పెద్ద చెరువు చిన్న తూము పెద్ద తూము కట్టడాలను పరిశీలించి ఆశ్చర్యపోయారు ఇంతటి అద్భుత కట్టడాలు లక్ష్మీ పాలెం గ్రామ పరిసరాలలో ఉండడం చాలా గొప్ప విషయమని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయకమిటీవారుదాతలసహకారంతో దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు రాత్రి తీర్థప్రసాదాలను అన్న ప్రసాద విచారణ పంపిణీ చేశారు. రాత్రి 9 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం కనుకమనీయంగాఆలయ ప్రధాన అర్చకులు మొగదలై భారద్వాజు మొగదలై శ్రవణ్ నేతృత్వంలో వేద పండితులు స్వామివారి కల్యాణాన్ని వేలాదిమంది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా మంత్రోచ్ఛారణలు పటిస్తూ జరిపిం చారు. కళ్యాణ కార్యక్రమంలో వేదాం తాచార్యులు గారి కుమారుడు నరసింహచార్యులు కుటుంబం వారు శ్రీవారి తరుపున కళ్యాణానికి పీటల మీద కూర్చోగా కన్యాదాత సాంఖ్య వరులు తిరువెంగళపురం గ్రామానికి చెందిన పూలుచెర్ల గురవయ్య భార్య నర్సమ్మ కుటుంబం వారు కూర్చుని శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం వైభవోపేతంగా జరిపించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు దాతల సహ కారంతో హైదరాబాదుకు చెందిన కళాకారులతో నిర్వహించిన పాట కచేరి భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నది కళ్యాణ అనంతరం భక్తులు స్వామి వారికి చదివింపులు చదివించి తమ భక్తిని చాటుకున్నారు అనంతరం గజ వాహనంపై శ్రీవారిని అలంకరించి భక్తుల దర్శన మంత్రం బ్రహ్మోత్సవం నిర్వహించారు వేలాదిగా తరలి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఆలయ కమిటీ వారు వాలంటీర్లు బద్వేల్ పట్టణ పోలీసు వారు బందోబస్తు నిర్వహించి అందరికీ స్వామివారి దర్శనం కలిగేలా చూశారు గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు





నూతనంగా తయారు చేసిన రథం పై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారు ఆసీనులై రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగుతోందని రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులు స్వామివారి రథాన్ని లాగితే వారికి కష్టాలు తొలగిపోయి సుఖ సంతోషాలు సిరి సంపదలు చేకూరుతాయని వేద పండితులు భక్తులకు విన్నవించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సత్య సంజీవ కుమార్ ఆలయ ధర్మకర్తలు కర్ణమడకల బీనా మెంటా ప్రసన్న కిరణ్ కుమార్ నల్లి వీరమ్మ సంపతి వెంకటసుబ్బయ్య ఆనుగొంది ఓబులేసు మద్యారి లక్ష్మమ్మ ఉంటే చిన్న పీరయ్య నాగయ్య గారి సిద్ధమ్మ ఈవో రామలింగారెడ్డి పలు శాఖల అధికారులు పట్టణ పోలీసు అధికారులు వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీస్ అధికారులు

**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా బుధవారం కడప ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో సి.ఐ సురేష్ రెడ్డి ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదు. యూనిఫామ్ తప్పనిసరిగా ధరించి ఆటో నడపాలి. రాంగ్ రూట్ లో వెళ్ళవద్దన్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఉండాలన్నారు. డ్రైవర్ సీటు ప్రక్కన అదనపు సీట్లు పెట్టుకొని ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. మోటార్ వాహనాల చట్టం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ సురేష్ రెడ్డి హెచ్చరించారు.



# ఒంటిమిట్టలో 'స్వచ్ఛ రథం' ప్రారంభించిన చమర్తి జగన్ మోహన్ రాజు



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్;** మండల కేంద్రమైన ఒంటిమిట్ట ఎంపీడీఓ కార్యాలయం వద్ద బుధవారం నియోజకవర్గ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్‌రాజు 'స్వచ్ఛరథం' కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచడం మరియు ప్రజలలో వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఇంటి నుండి సేకరించే ప్లాస్టిక్ బాటిళ్లు, పాత పుస్తకాలు, పేపర్లు, ఇనుము మరియు అల్యూమినియం వంటి పొడి చెత్తను రోడ్లపై పారవేయకుండా ఈ స్వచ్ఛ రథానికి అందించాలని ఆయన కోరారు. ప్రజల నుండి సేకరించిన ఈ వ్యర్థాలకు ప్రతిఫలంగా వారికి అవసరమైన సబ్బులు, షాంపూలు, నూనె ప్యాకెట్లు, పప్పు దినుసులు మరియు ఉల్లిపాయలు వంటి సుమారు 17 రకాల నిత్యావసర వస్తువులను ఈ రథం ద్వారా తక్షణమే పంపిణీ చేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని జగన్ మోహన్ రాజు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎల్ వివో మైథిలి. ఎంపీడీవోసుజాతమ్మ. ఎంపీపీ అఖిలక్ష్మీదేవి జెడ్పిటిసి అద్దులూరు ముద్దుకృష్ణ రెడ్డి టిడిపి మండలాధ్యక్షుడు గజ్జలనరసింహారెడ్డి. జడ్పీటీసీ అద్దలూరు ముద్దుకృష్ణ రెడ్డి. టిడిపి ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య. టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలకుంట్ల ఈశ్వరయ్య. క్లాస్ వన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ. టిడిపి సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు. మండపంపల్లి ఎంపిటిసి సుంకేసుల భాష. గ్రామ కమిటీ అధ్యక్షుడు పత్తి సుబ్బరాయుడు. గజ్జల శ్రీనివాస్ రెడ్డి. సర్పంచ్ బి లక్ష్మీ నరసయ్య. బిజెపి మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు. బిజెపి ప్రధాన కార్యదర్శి జగదీష్ కుమార్ నరసింహనాయుడు. టిడిపి సీనియర్ నాయకులు బుజ్జి. మత్స్య సంఘం అధ్యక్షుడు రమణ. టిడిపి సీనియర్ నాయకులు రోశయ్య. మాజీ సర్పంచ్ శ్రీహరి. ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహ. గఫూర్ ఖాన్. నాగరాజు. రవిశంకర్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# జెడ్.హెచ్.సి స్థలాల్లో అక్రమాలపై చర్యలు తప్పవు

జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి



**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్;** రాజంపేట మండలం తాళ్లపాక జెడ్ హెచ్ డి సి షెడ్యూల్ కులాల సహకార సంస్థ ఉపాధి స్థలాలల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై బుధవారం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి తనిఖీలు నిర్వహించారు. ఆమె వెంట స్థానిక రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. సర్వేనెంబర్ 1171లో 10 ఎకరాలు జిల్లా షెడ్యూల్ కులాల సహకార సంస్థ ఉపాధి నిమిత్తం 1986లో 30 మందికి కోళ్ల ఫారాలు మంజూరు చేశారు. అయితే ఈ కోళ్ల ఫారాలు చాలావరకు కాల క్రమేనా మూత బడినాయి. వాటి స్థానంలో బ్రతుకుతెరువు నిమిత్తం చిన్నచిన్న వ్యాపారాలు కొనసాగి స్తున్నారు. జెడ్ హెచ్‌డి సి అధికారులు పేద లకు ఇచ్చిన స్థలాలకు రెవిన్యూ అధికారులు సర్వేచేసిహద్దులు ఏర్పాటు చేయవలసిన దిగా అనేకమార్లు లిఖిత పూర్వకంగా కోరారు. అయితే ఇంతవరకు వారు జెడ్ హెచ్‌డిసి స్థలాలకు హద్దులు ఏర్పాటు చేయలేదు, ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్ళిన పదిమంది బాధితులుతిరిగిరాగావారి స్థలాలనుపలువురుస్థానికులు ఆక్రమించారు. దీంతో వారు లబోదిబోమంటూ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి పూర్తిస్థాయి తనిఖీలు చేశారు. ఈ అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి నిజానిజాలు బయటికి తీసి బాధితులకు న్యాయం జరిగేలా చేసి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమెను బాధితులు కోరారు. అందుకామే నిజమైన బాధితులకు న్యాయంచేస్తాననిహామీ ఇచ్చారు. కాగా అధికారులు ఎప్పుడూ ఈ ప్రాంతానికి వచ్చి తనిఖీలు చేపట్టినా, సర్వేలు చేపట్టినా స్థానిక భూకబ్జాదారులు వారిని అడ్డు కోవడంతో ఈ సమస్య పరిష్కారం కావడం లేదు. అటువంటి వారిపై తగినచర్యలుతీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.



# వ్యక్తి అదృశ్యం



**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరు మండలంలోని రుద్రభారతి పేటకు చెందిన దుర్గం దస్తగిరి (37),తండ్రి చిన్న దస్తగిరి గత నాలుగు రోజుల క్రితం ఇంటి నుండి బయటకు వెళ్లి అదృశ్యమైనట్లు చెన్నూరు సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. పోలీసుల వివరాలప్రకారం,దస్తగిరి ఇంటి నుండి వెళ్లిన తరువాత తిరిగి రాలేదని కుటుంబసభ్యులు ఫిర్యాదుచేసినట్లుపేర్కొన్నారు. బంధువులు, పరిచయస్తుల వద్దఆరాతీశినా ఆ యన గురించినఎలాంటిసమాచారం లభించలే దన్నారు. ఈనేపథ్యంలోఎవరికైనాదస్తగిరి ఎక్కడై నా కనిపించినట్లయితే వెంటనేచెన్నూరుసీఐకి సమాచారంఅందించాలనిపోలీసులు కోరుతున్నారు.

## త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండలంలో గ్రామపంచాయతీలలో తాగునీటి సమస్య ఎక్కడైనా ఉన్నట్లయితే పంచాయతీ సెక్రటరీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంటనే తగు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో మహబూబ్ బీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో తంబలపల్లి గ్రామపంచాయతీలో చెడిపోయిన బోర్లు త్వరగా తయారుచేసి నీటి ఎద్దడి లేకుండా చూడాలని అన్నారు.



# ప్రత్యేక విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ

### రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** కడప జిల్లాలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై, ఫ్యాక్షన్‌తో సంబంధం ఉన్న వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్.పీ నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో జిల్లా పోలీస్ శాఖలోని ప్రత్యేక విభాగాలైన ఫ్యాక్షన్ జోన్, సైబర్ క్రైమ్, ట్రాఫిక్, ఎస్‌సి ఎస్టీ సెల్, డిసిఆర్‌బి, డిటిఆర్‌బి, కోర్ట్ మాని టరింగ్ సెల్ తదితర విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ట్రాఫిక్ సి.ఐ లను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా మానవ అక్రమ రవాణా జరుగుతుంటే గుర్తించి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశి ంచారు. సైబర్ క్రైమ్ కేసులను ఛేదించేందుకు సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు దర్యాప్తులో సహకరించాలని తెలిపారు. జిల్లాలో జరిగిన గ్రేవ్ చోరీ కేసుల్లో దొంగలను అరెస్టు చేసి చోరీ సొత్తు రికవరీ చేసేలా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు దర్యాప్తులో సహకరించాలని ఎస్.పీ సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌అధికారులకుసూచించారు. తీవ్రమైన కేసులలో విచారణ త్వరితగతిన జరిగి నేర నిరూపణ చేసి నేరస్థులకు శిక్ష పడేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టి ముద్దాయిలకు శిక్ష పడేలా కృషి చేయాలన్నారు. సోషల్ మీడియాలో మహిళలు,బాలికలపైఅసభ్యకరమైన పోస్టులు పెట్టేవారిపై నిఘా ఉంచి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎర్ర చందనం అక్రమరవాణానిరోధానికి కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు. గతంలో ఎర్ర చందనం స్మగ్లింగ్ కేసుల్లో ఉన్నవారి కదలికలపై నిఘా ఉంచాలని పదే పదే స్మగ్లింగ్‌కుపాల్పడేవారిపైపీ.డి చట్టం ప్రయోగించాలని జిల్లా ఎస్.పీ ఆదేశించారు. రికార్డులను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్.పీ (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు , జిల్లాలోని వివిధ ప్రత్యేక విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విస్తృతంగా రైతులకు సేవలు

### వెల్లాలలో బికెఎస్ ఆవిర్భావ వేడుకలు

### పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు సహదేవ రెడ్డి



**రాజుపాళెం, మేజర్ న్యూస్;** దేశవ్యాప్తంగా భారతీయ కిసాన్ సంఘ్ రైతుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి సహదేవరెడ్డి అన్నారు బుధవారం సాయంత్రం పుణ్యక్షేత్రమైన వెల్లాల సమీపంలోని శ్రీ సీతారామ కళ్యాణమండపం ఆవరణంలో బికెఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రైతులతో కలిసి ఘనంగా నిర్వహించారు ముందుగా బలరాముడు భారతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరిపారు ఈ సందర్భంగా సహదేవ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని 29 రాష్ట్రాల్లో భారతీయ కిసాన్ సంఘ్ ద్వారా విస్తృతంగా రైతులకు సేవలు అందించడం జరుగుతుందన్నారు 1979 మార్చి 4వ తేదీన రాజస్థాన్ లోని కోట గ్రామంలో భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావం జరిగిందన్నారు పండించిన ధాన్యాన్ని కొనుగోలు గిట్టుబాటు ధరలు తదితర సమస్యల పై పోరాటం చేయడమే కాకుండా పకృతి వ్యవసాయం వైపు రైతులను మళ్లించేందుకు బికె ఎస్ కృషి చేస్తుందన్నారు వచ్చే రెండేళ్లలో పకృతి వ్యవసాయం ద్వారా ప్రజలకు అమృత ఆహారాన్ని అందించే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు అందుకోసం రసాయనిక ఎరువులతో కాకుండా సహజసిద్ధంగా పంటలను సాగు చేసేందుకు రైతులను చైతన్య పరుస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో బికెఎస్‌జిల్లాకార్యదర్శి సుబ్బిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి జిల్లా జాయింట్ కార్యదర్శి తులసీశ్వర రెడ్డి రైతులు పాల్గొన్నారు

# యువ కార్యకర్తలపై బురదజల్లడం తగదు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** యువ కార్యకర్తలపై బురదజల్లడం టిడిపి మాజీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డికి తగదని టిడిపి నాయకులు రసూల్ గౌస్ తెలిపారు. బుధవారం స్థానిక ఆయన కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి అనుచరులు అవినీతికి పాల్పడరని తెలిపారు. ప్రొద్దుటూరులో మార్క్ ఫెడ్ సుధాకర్ ఆధ్వర్యంలో వుందని, ప్రొద్దుటూరు మార్కెట్ యార్డ్ కు జిల్లా అధికారుల పర్యవేక్షణ వుందని వివరించారు. ప్రవీణ్ కు ఎవరో తప్పుడు సలహాలు ఇచ్చారని, ఆయన వ్యాఖ్యల వలన పార్టీ కి నష్టమ న్నారు. మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో తాను ప్రొద్దుటూరులో సంక్రాంతి సంబరాల పేరుతో క్రీడా పోటీలు నిర్వహించానని గుర్తు చేశారు. అదేవిధంగా మార్క్ ఫెడ్ సుధాకర్ కూడా ఆయనకు జిల్లా మొత్తం జరిగిన విధంగానే ప్రొద్దుటూరులో జరుగుతుందని మాత్రమే తెలిపారన్నారు. తాను అవినీతికి పాల్పడినట్లు ఆరోపించిన ప్రవీణ్ తన బ్యాంక్ ఖాతా తీసికొని వివరాలు సరి చూసుకోవాలన్నారు. తానుచేసేప్రతికార్యక్రమంపార్టీకి తెలు పుతా నన్నారు.రైతులను గౌరవించే వరద అనుచరులుగా రైతులనుఇబ్బందిపెట్టమని, యువతపై బురద జల్లడం టిడిపి మాజీ ఇంచార్జ్ గా ప్రవీణ్ కు సరి కాదన్నారు.సుధాకర్‌మాట్లాడుతూ ప్రభుత్వ నియామల ప్రకారమే తాము పనిచేస్తున్నామని, హమాలీ ఖర్చు రైతులే భరించాలన్నారు. తాము 200 రూపాయలు బ్యాగ్ వసూలు చేసినా, అధికంగా శనగలు తీసుకున్నా నిరూపించాలని, తాము తప్పు చేసి వుంటే చట్టపరమైన చర్యలకు సిద్ధమన్నారు.

# ప్రవాస ఆంధ్రులకు అండగా ప్రభుత్వం

**సంబేపల్లి మేజర్‌న్యూస్** : పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితులలో ప్రవాస ఆంధ్రులకు అండగా ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తోందని తహసిల్దార్ సుబ్రహ్మణ్య రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గల్ఫ్ దేశాలలో ఎక్కువగా అన్నమయ్య జిల్లా నుంచి జీవనోపాధిక వెళ్లారనివారిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయం అందిస్తోందన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.గల్ఫ్ యుద్ధ పరిస్థితుల వలన ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏపిఎన్‌ఆర్టిఎస్ ద్వారా అత్యవసర పరిస్థితులలో తాత్కాలిక వసతి భద్రత తక్షణ న్యాయ సహాయం అందిస్తోంది అన్నారు. ఢిల్లీలో ఆంధ్రా భవన్లో ఏపీలో 24 గంటల ప్రత్యేకకంట్రోల్ రూమ్‌అందుబాటులోఉందన్నారు.ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే0863-2340678, వాట్సాప్ నంబర్918500027678 నెంబర్లతో పాటుహెల్ప్ లైన్‌ఏపీ ఎన్‌ఆర్‌టిఎస్ ఇమెయిల్ ద్వారా సంప్రదించాలన్నారు.

# మిట్స్ యూనివర్శిటీలో ఘనంగా విధాత ప్రీ రిలీజ్ వేడుక

### – సినిమాను ఆదరించాలని నిర్మాత భాస్కరాచారి విజ్ఞప్తి



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు విధాత తెలుగు సినిమా ప్రీ రిలీజ్ వేడుక బుధవారం ఘనంగా నిర్వహించబడిందని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా చిత్రబృందం విద్యార్థులతో మమేకమై సినిమావిశేషాలను పంచుకున్నారు. కార్యక్రమంలో నిర్మాత మరియు హీరో అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ కుటుంబ సమేతంగా వీక్షించదగిన కథాంశంతోపాటు విలువలతో కూడిన వినోదాన్ని అందించే ప్రయత్నమే ఈ సినిమా ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. మంత్ర ముగ్ధులను చేసే మా సినిమా టీజర్ ఇప్పటికే అభిమానులలో సంచలనం సృష్టించాయని,ఇది సినిమా విడుదల కోసం అంచనాలను పెంచింద న్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నటీనటులు తమ అనుభవాలను పంచుకుంటూ,యువత ఆశీస్సులు ప్రేక్షకుల ఆదరణే తమకు ప్రధాన బలమని పేర్కొన్నారు. మిట్స్ యాజమాన్యం విద్యార్థులకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలియజేస్తూ చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. విధాత సినీ బృందం విద్యార్థులతో సినీ విశేషాలపై ముచ్చటిం చారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు,మిట్స్ ఫిలిం మేకర్స్ క్లబ్ కోఆర్డినేటర్ రియాజ్ అలీ,ఆర్ట్స్ అండ్ కల్చరల్ కోఆర్డినేటర్ వై.ప్రదీప్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులు అర్పించిన వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు మండలంలోని రాఘవ రాజపురం నందు మంగళవారం తాళ్ళపాక రాజశేఖర్ రెడ్డి ఆకస్మాతుగా మృతి చెందిన విషయం తెలుసుకొని బుధవారం ఉదయం వారి స్వగృహానికి వెళ్లి పార్తివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వైయస్సార్సీపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దొంతి రెడ్డి రాజారెడ్డి, సర్పంచ్ ఆర్ వి రమణ, రవి రెడ్డి, రమణ రెడ్డి, చిన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అద్దెలు చెల్లించమంటే దౌర్జన్యం చేస్తున్నారు

### – జనసేన నేతపై ఏఎస్పీకి బాధితుల ఫిర్యాదు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** నివాసముంటున్న ఇంటికి,వ్యాపారం నిర్వహిస్తున్న హోటల్ కు అద్దెలు చెల్లించకుండా,ఖాళీ చెయ్యకుండా పార్టీని అడ్డం పెట్టుకుని దౌర్జన్యాలకు దిగుతున్నాడంటూ బాధితులు బుధవారం అడిషనల్ ఎస్పీ వెంకటాద్రికి ఫిర్యాదు చేసి,న్యాయం చేయాలని అభ్యర్థించారు. బాధితుల ఫిర్యాదు మేరకు జనసేన పార్టీ మైఫోర్స్ మహేష్ స్థానిక నీరుగట్టువారిపల్లి రామాలయం వీధిలో మునిరత్నంకు చెందిన ఇంటిని నెలకు రూ. 8 వేలకు అద్దెకు తీసుకుని కొన్ని నెలలుగా అద్దె చెల్లించలేదని బాధితుడు మునిరత్నం ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇప్పటివరకు రూ. 3. 4లక్షలు అద్దె బకాయి ఉన్నాడని,డబ్బు చెల్లించడు, ఖాళీ చెయ్యమంటే దౌర్జన్యానికి దిగుతున్నాడని,న్యాయం చేయాలని అభ్యర్థించాడు. అదేవిధంగా ఎస్బీఐ కాలనీ వాసి సుధాకర్ రెడ్డి గొల్లపల్లె రింగ్ రోడ్డులో బిల్డింగ్ నిర్మించాడు. అందులో మొదటి రెండుఫోర్లు మైఫోర్స్ మహేష్ హోటల్ నిర్వహణకు భార్య సంగీతరెడ్డి పేరుమీద అద్దెకు తీసుకున్నాడు. అప్పటి నుంచి పార్టీని అడ్డం పెట్టుకుని అద్దె చెల్లించకుండా వేధిస్తున్నాడని బాధితుడు సుధాకర్ రెడ్డి ఎఎస్పీకి మొరపెట్టుకున్నాడు. ఇప్పటి వరకు రూ. 45 లక్షలు అద్దె బకాయి ఉన్నాడని,ఖాళీ చెయ్యమంటే తమ్ముడు ఉమేష్ తో కలిసి దౌర్జన్యం చేస్తున్నాడని సుధాకర్ రెడ్డి వాపోయాడు. జనసేన పార్టీని అడ్డం పెట్టుకుని మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని తగు న్యాయం చేయాలని ఎఎస్పీని అభ్యర్థించాడు. విచారించి తగు న్యాయంచేస్తాననిఎఎస్పీఇరువురికి హామీ ఇచ్చారు.

## ఏపీజీబీ ఖాతాదారుని కుటుంబ సభ్యులకు రెండు లక్షల బీమా చెక్కు అందచేత

– ఏపీజీబీ మేనేజర్ కొణిదెల నాగేశ్వరరావు



**దువ్వూరు, మేజర్‌న్యూస్** : గుడిపాడు గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఖాతాదారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల చెక్కు అందజేసినట్లు గుడిపాడు ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరావు తెలిపారు. మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్యర్యంలో ఏపీజీబీ ఖాతాదారుడు యర్రబల్లె మహబూబ్ బాషా కుటుంబ సభ్యులకు బుధవారం బ్యాంకు మేనేజర్ కొణిదెల నాగేశ్వరరావు రూ. 2 లక్షల బీమా చెక్కునువారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఖాతా దారుయుడు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన లో 436సురక్ష యొజన రూ. 20రూపాయలు బీమాను నమోదు చేసుకొని ఈ పథకాలను సద్వినియెగాం చేసుకోవాలని అయన తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంతి, ఫీల్డ్ ఆఫీసర్ సుధీర్ బాబు, క్యాషియర్ శివ, మెసెంజర్ రవి కుమార్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

## పవిత్ర రంజాన్ మాసంలో పేద ముస్లింలకు మాంసం వితరణ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్;** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బుధవారం 54 మంది పేద ముస్లిం కుటుంబాలకు ఒక్కొక్కరికి అర కిలో చొప్పున పొట్లేలు మాంసాన్ని ఉషా తారకరామ్ నియోజకవర్గ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలోవితరణగావించారు. ఈ కార్యక్రమంలో నందమూరియువసేవాసమితిఅధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె. వెంకటసుబ్బయ్య,తెలుగుదేశంకడపపార్లమెంటరీమైనారిటీసెల్ కార్యనిర్వహక కార్యదర్శి టప్పా మహబుబ్ బాష, యువ సేవా సమితి కార్యదర్శులు తుపాకుల రసూల్, జియస్. చాంద్ బాష, డాక్టర్ మచ్చా నాగభూషణం, గంగుల కృష్ణ చైతన్యరెడ్డి, మహమ్మద్ రఫీ, రహంతుల్లా, జిలానీబాష పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై ప్రభుత్వ తీరు అమానుషం

– కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** అంతర్జాతీయమహిళాదినోత్సవం సందర్భంగా విజయవాడ ధర్నా చౌక్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న అంగన్వాడీ మహిళలపై కూటమి ప్రభుత్వ తీరు అమానుషం అని కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి మండిపడ్డారు. తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో మగ పోలిసులు వచ్చి శిబిరాన్ని ధ్వంసం చేయడం శోచనీయం అన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు బేబి రాణి ఎడమ చేయి విరగడం, కొందరికి గాయాలు కావడం, బ్యాగ్, సెల్‌ఫోన్ లు పోగొట్టు కోవడం దురదృష్టకరమని, దాదాపు వెయ్యి మంది అంగన్వాడీ మహిళలను అరెస్ట్ చేశారన్నారు. ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాత్రమే అంగన్వాడీలు అడుగుతున్నారని, వీరి డిమాండ్లు సహేతుకమే అన్నారు.

## ప్రసిద్ధ తెలుగు గేమ్ షో భామలు సత్యభామలు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** జెమిని టీవీలో ప్రసామయ్యే ప్రసిద్ధ తెలుగు గేమ్ షో భామలు సత్యభామలు కామేడి ఆధారిత కార్యక్రమాన్ని స్థానిక వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించినట్లు కార్యక్రమ మేనేజర్ మణి వెల్లడించారు. మహిళా పోటిదారుల ప్రతిభను, వినోదాన్ని ప్రదర్శించే ఈ కార్యక్రమాన్ని భార్గవ్ యాంకరింగ్ నిర్వహించారు. హలమతి, హాబీబో, మనసులో మాట, ఓ శివంగి తదితర వినోదభరిత రౌండ్ లతో ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. అలాగే గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం మేనేజర్ మణి మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకమైన షో, కుటుంబ సభ్యులతో కలిసి సరదా ఆటలు, వినోదాన్ని అందించే కార్యక్రమాన్ని వీక్షించవచ్చాన్నారు. మహిళలు తమ ప్రతిభను, హాస్యాన్ని ప్రదర్శించడానికి ఒక వేదికగా నిలుస్తోందన్నారు.

## ప్రభుత్వ పెన్షనర్లకు డిఎ బకాయిలు సకాలంలో జమయ్యేలా చూడాలి

– ఏటీఓకి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి – హాజరైన అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ విశ్రాంత పెన్షనర్లకు డిఏ బకాయిలు ప్రభుత్వం విడుదల చేసిందని అయితే మదనపల్లె పట్టణంలో చాలా వరకు అవి జమకావడం లేదని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ ఆధ్వర్యంలో మదనపల్లె సబ్ ట్రెజరీ ఆఫీసర్ బి.నరేష్ తో కలసి అసిస్టెంట్ సబ్ ట్రెజరీ ఆఫీసర్ బి.లోకేష్ బాబుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలో కొంత మందికి గత 30 నెలలు డిఏ అరియర్స్ జమచేయడం జరిగిందని,మరికొంత మందికి మార్చి మాసం వచ్చినప్పటికీ అరియర్స్ జమ కాలేదని తమ దృష్టికి



రావడంతో స్పందించి వినతిపత్రం అందజేయడం జరిగిందని పేర్కొన్నారు.ప్రభుత్వం డిఏ అరియర్స్ విడుదల చేసినప్పటికీ నిధులు కొరత వల్ల అందలేదని తమ దృష్టికి వచ్చినట్లు తెలిసిందని,ఈ విషయాన్ని ఏటిఓ మరియు ఎస్టీవోలు పరిగణలోనికి తీసుకొని విశ్రాంత పెన్షనర్లకు డిఏ అందించాలని విజ్ఞప్తి చేశారు.వృద్ధాప్యంలో ఉన్న ప్రభుత్వ పెన్షనర్లకు సకాలంలో నిధులు అందకపోవటం వల్ల మానసిక ఇబ్బందులకు గురి కావడంతోపాటు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఫిబ్రవరి నెలలో అరియర్స్ అందకపోగా మార్చి నెల మొదటి వారంలోనూ ఇంకా రాలేదని, దీనిపై ప్రభుత్వము మరియు అధికారులు పెన్షనర్లు మనోభావాలను గౌరవించి న్యాయం చేయాలని కోరారు.తమ విజ్ఞప్తిపై మదనపల్లె ఏటీవో మరియు ఎస్టీవోలు సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా వారికి మరియు కుటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జగన్మోహన్,కార్యదర్శి కరుణాకర్,ఆంధ్ర పెన్షన్స్ పార్టీ కోశాధికారి పిసి తిమ్మయ్య,అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్,నిరుద్యోగ భృతి కై మార్చి 9న కడప కలెక్టరేట్ వద్ద ధర్నా

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో హామీల భాగంగా ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని,నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని చెప్పారని ఇప్పటి వరకు ఆ హామీ అమలు కాలేదని హామీ అమలు కోసం మార్చి 9న రాష్ట్ర పిలుపు మేరకు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ లు తెలిపారు.బుధవారం నాడు జిల్లా కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చారని ముఖ్యంగా జాబ్ క్యాలెండర్,నిరుద్యోగ భృతి కల్పన వంటివి ఇవ్వడం జరిగింది అన్నారు.ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిన ఇంతవరకు ఒక్క 16వేల పోస్టులతో డీఎస్సీ మినహా ఇంకే పోస్టులు భర్తీ కి నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు.అలాగే ప్రతి నిరుద్యోగ యువతకు భృతి 3000 రూపాయలు ఇస్తామని




చెప్పారు ఇప్పటికీ ఇవ్వలేదు అన్నారు.కావున రాష్ట్ర వ్యాప్తంగా జరిగే కలెక్టరేట్ ల వద్ద ధర్నా ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గండి.సునీల్ పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయానికి రూ.లక్ష వితరణ


– ఆలయ వ్యవస్థాపకుడు ఎం.రవికుమార్ రెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక సాయినగర్‌లో వెలసిన నూతన శ్రీదుర్గమ్మ ఆలయానికి దాత శ్లోక పాఠశాల కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి రూ.లక్షవితరణచేసినట్లుఆలయవ్యవస్థాపకుడు,జడ్పీటీసీసభ్యుడు ఎం.రవి కుమార్ రెడ్డి వెల్లడించారు. బుధవారం ఆయన చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు శ్రీదుర్గాదేవి విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని దుర్గమ్మ కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. అలాగే వేద పండితులతో విశేష, ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశామన్నారు.



## ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** కడప జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం, పబ్లిక్ పరీక్ష కేంద్రాల వద్ద ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లనుమూసివేయించేలాచర్యలు తీసుకున్నారు. జిల్లాలో జరుగుతున్న ఇంటర్ పరీక్షల సెంటర్ల వద్ద సిఐ లు, ఎస్ఐలతో పాటు, పోలీస్ సిబ్బందిని నియమించి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. సెంటర్ల వద్ద మొబైల్ ఫోన్లు ,ఎలక్ట్రానిక్ పరికరాలు, తీసుకురాకుండా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించారు . అలాగే ప్రశ్న పత్రాల రవాణా భద్రతా పరంగా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. సెంటర్ల పరిసర ప్రాంతాలలోఅనుమానస్పదవ్యక్తులపై నిఘా ఏర్పాటుచేసి ఎలాంటి ఘటనలు జరగకుండా చర్యలు



తీసుకున్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు ,సంఘటనలు తలెత్తకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు.



## ఎస్వీడిసిలో విద్యార్థుల భవిష్యత్తు కోసం అభిషేక్ సంఘం శెట్టి మోటివేషనల్ స్పీచ్

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నందు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు కేసి పుల్లయ్య ఫౌండేషన్ సమిష్టి ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థుల భవిష్యత్తును చైతన్యపరిచేలా ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరి నారాయణ మాట్లాడుతూ ప్రస్తుత యువతకు మంచి మార్గదర్శకం చేసేటందుకు కళాశాలలో అనేక అవగాహన ఆచరణ కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయని ఆ కార్యక్రమంలో భాగంగా సైకాలజిస్ట్ అభిషేక్ ని ఆహ్వానించారు. గత మూడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

సైకాలజిస్ట్ అభిషేక్ మాట్లాడుతూ నేటి యువత డ్రగ్స్ మత్తులో ,ప్రేమ వ్యవహారాలు, ధూమపానం, మద్యపానం వంటి వాటికి బానిసలుగా మారి భవిష్యత్తును పోగొట్టుకుంటున్నారని ఉదాహరణ రూపంలో వివరిస్తూ విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడారు. ఒక లక్ష్యంతోనే ఏదైనా సాధ్యం కాగలరని కాబట్టి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకెళ్లాలని ఆయన నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అరకటవేముల పృథ్వీ నారాయణ ,కాలేజ్ కోఆర్డినేటర్ పర్లపాడు గౌరీ శంకర్ ,కెసి పుల్లయ్య ప్రోగ్రాం మేనేజర్ బ్రహ్మయ్య ,కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని మంచి అవగాహనను తెచ్చుకున్నారు.

## ఎస్టీ కాలనీలో ఉన్న ఇంటి పట్టాదారులకు దారి కల్పించండి సార్.?..



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని ముసల్ రెడ్డిపల్లి దారిలో ఉన్న ఎస్సీ ఎస్టీ కాలనీ వారికి రహదారి చూపించాలని , రహదారి ఉండవలసిన స్థలంలో ఇంటి నిర్మాణాలు చేపట్టారని కాలనీలో ఉన్న పట్టాదారు వాసులు డిప్యూటీ తాసిల్దార్ కు విన్నవించుకున్నారు. ఈ విషయంపై డిప్యూటీ తాసిల్దారు స్పందించి వీఆర్వో విజయరామిరెడ్డిని పంపారు . అయితే అప్పటికే అక్కడ ట్రాక్టర్లతో దారికి అడ్డంగా మట్టితోలి ఉంచారు. వీఆర్వో ను చూసిన వెంటనే ట్రాక్టర్ ఓనర్ అక్కడ నుండి వెళ్లిపోయారు. అక్కడ ఉన్న బాధితులు వీఆర్వో ను దారికి అడ్డంగా కట్టిన కట్టడాలను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేయడంతో తాసిల్దారు గారితో వచ్చి మాట్లాడమని వారు చెప్పారు. ఏది ఏమైనప్పటికీ మండల సర్వేలు చెప్పిన మాట ప్రకారం చేయకుండా వారి ఇష్టానుసారం ఇల్లు నిర్మించారని అలాంటి వారిపై పంచాయతీరాజ్ మరియు రెవిన్యూ వారి చర్యలు తీసుకొని వారి కట్టడాలను నిలుపుదల చేసి వెనుక భాగంలో ఉన్న కింది నెంబర్లు గల వారికి దారిని ఏర్పాటు చేయాలని అన్నారు. 231 సర్వే నెంబర్లు ప్లాట్ నెంబర్ 40, 41,42, 43, 51, 55, యంతాన్, సుబ్బయ్య, ప్రవీణ్, పిచ్చయ్య, శివ అందరూ, కలసి బాధితులు మాకు ప్లాట్లు ఇచ్చారు కానీ, రాస్తా చూపించండి సార్, అంటూ వాపోయారు.

## ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

### – ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు : జిల్లా ఎస్.పీ

కడప క్రైమ్ మేజర్ న్యూస్: ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పీ హెచ్చరించారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 283 కేసులు నమోదు, రూ. 86, 750 జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కార్లలో వెళ్లే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రమాదకరమని , రాంగ్ రూట్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కోమనూతలలో హెల్త్ క్లినిక్‌లో మహిళలకు సమగ్ర వైద్య పరీక్షలు

లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని కోమనూతల గ్రామ హెల్త్ క్లినిక్‌లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సి హెచ్ ఓ) రంగనాథ పర్యటించి సబ్‌సెంటర్‌లో నిర్వహిస్తున్న ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని సమగ్రంగా పర్యవేక్షించారు. చిన్నారులకు సమయానికి టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, రికార్డులు సక్రమంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రతి శిశువుకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా టీకాలు వేయడం ద్వారా వ్యాధుల నివారణ సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.



ఈ సందర్భంగా కొమనూతల గ్రామానికి చెందిన ఒక శిశువు (చైల్డ్ ఐడి: 228026174548, మదర్ ఐడి: 128014009365, లింక్ అయిన ఏబిహెచ్‌ఏ ఐడి తో) బరువును పరీక్షించగా 3.5 కిలోలుగా నమోదైనట్లు వెల్లడించారు. శిశువుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించడం ఎంతో ముఖ్యమని, తల్లులు పిల్లలకు తగిన పోషకాహారం అందించాలని ఆయన సూచించారు.

అదేవిధంగా గ్రామంలోని ప్రసవానంతర మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. హిమోగ్లోబిన్ (హెచ్‌బి), రక్తపోటు (బిపి), రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించి వారి ఆరోగ్య స్థితిని అంచనా వేశారు. రక్తహీనత నివారణ కోసం ఐరన్ మాత్రలు, ఎముకల బలానికి కాల్షియం మాత్రలను పంపిణీ చేశారు. ప్రసవానంతరం మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వైద్యుల సూచనలు పాటించాలని తెలిపారు. గ్రామస్థులు ఈ వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ స్థాయిలో ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మహిళలు, చిన్నారుల ఆరోగ్యం మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హెచ్.పి. ధనలక్ష్మి, ఏఎన్ఎం రమాదేవి, ఆశ వర్కర్లు పద్మావతి, మమత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రేషన్ కార్డుదారులకు సకాలంలో సరుకులు పంపిణీ

### – 7వ నెంబర్ చౌక దుకాణం డీలర్ సి.చంద్ర వెల్లడి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రేషన్ కార్డుదారులకు సకాలంలో రేషన్ సరుకులను పంపిణీ చేస్తున్నామని పట్టణంలో నీరుగట్టువారిపల్లి 7వ నెంబర్ చౌక దుకాణం డీలర్ సి.చంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతిరోజు చౌక దుకాణంలో అందుబాటులో ఉంటూ బియ్యం,చక్కెర,షేమీయాలు ఇతర నిత్యావసర సరుకులను లబ్ధిదారులకు అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా 25వ తేదీ నుండి 1వ తేదీ వరకు తమ చౌక దుకాణం పరిధిలోని వృద్ధులు,దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే వెళ్లి సరుకులు అందజేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని తెలిపారు. సివిల్‌స్టిటి ఫిరోజ్ ఖాన్ సహకారం ఎంతో చక్కగా ఉందని కొనియాడారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ డీలర్ చంద్ర తమకు నిరంతరం అందుబాటులో ఉంటూ రేషన్ సరుకులను సకాలంలో అందిస్తున్నారని ప్రశంసించారు. కార్డులపై



ప్రభుత్వం అందజేసే అన్ని రకాల సరుకులను తమకు అందిస్తున్నారని తెలిపారు. ఇటువంటి డీలర్లు ఉండడం వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థ సజావుగా సాగుతోందని హర్షం వ్యక్తం చేశారు.

## బ్రహ్మోత్సవాల సందర్భంగా లక్ష్మీపాలెంలో పోలీసుల ఫుట్ పెట్రోలింగ్..

### – రోడ్లకు ఇరువైపులా ఉన్న పేడ దిబ్బలను తక్షణమే తొలగించాలి : సీఐ బి. రామకృష్ణ.

బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ మండలం, లక్ష్మీపాలెం గ్రామంలో బుధవారం సాయంత్రం పోలీసులు ముమ్మరంగా ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. బద్వేల్ ఇన్స్పెక్టర్ బి. రామకృష్ణ , ఎస్సై , పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామంలోని ప్రధాన రహదారులు నివాస ప్రాంతాలలో కాలినడకన పర్యటించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ.. గ్రామస్తులు తమ పశువుల పేడను రోడ్లకు ఇరువైపులా దిబ్బలుగా వేయడం వల్ల రహదారులు ఇరుకుగా మారి వాహనదారులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని గుర్తించామన్నారు. అంతేకాకుండా, వర్షం పడినప్పుడు ఈ పేడ రోడ్డుపైకి విస్తరించి వాహనాలు జారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు.



### ముఖ్య ఆదేశాలు:

రోడ్లకు ఇరువైపులా ఉన్న పేడ దిబ్బలను 24 గంటల్లోగా యజమానులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలి. నిబంధనలు అతిక్రమించి రహదారిని ఆక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పరిసరాల పరిశుభ్రత పాటించని పక్షంలో జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. గ్రామస్తులు మరియు రైతులు పోలీసులకు సహకరించి, బ్రహ్మోత్సవాల సందర్భంగా రహదారులు సాఫీగా ఉండేలా చూడాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - సబ్ యూనిట్ అధికారి : సిద్దయ్య


లింగాల మేజర్ న్యూస్: లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పార్నపల్లె గ్రామంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే విస్తృతంగా నిర్వహించడమైనది.సర్వే సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శించి, కుటుంబ సభ్యుల్లో ఎవరైనా జ్వరంతో బాధపడుతున్నారా అనే విషయాన్ని విచారించి, మలేరియా మరియు డెంగ్యూ వ్యాధులపై అవగాహన కల్పించి, ఫ్రైడే - డ్రైడే ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించారు, ఇంటి ప్రాంగణాలు, నీటి ట్యాంకులు, కుండీలు, డ్రములు వంటి చోట్ల నిల్వ నీటిలో దోమల లార్వా ఉన్నాయా లేదా అన్నది పరిశీలించి, లార్వా నిర్మూలన కొరకు అబేట్ పిచికారీ చేయడమైనది. ఈ కార్యక్రమములో సిద్దయ్య మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లలో నిల్వ నీటిని తరచుగా ఖాళీ చేయాలి, నీటి ట్యాంకులకు మూతలు పెట్టాలి అని, దోమల నుండి రక్షణ కోసం దోమతెరలు వాడాలి అని సూచించారు. అలాగే, జ్వరం వచ్చినప్పుడు తక్షణం ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని ప్రజలకు సిద్దయ్య సూచించారు. ఈ కార్యక్రమములో సి.హెచ్.ఓ. గాయత్రి, ఆరోగ్య కార్యకర్త రాజేశ్వరీ ఆశా కార్యకర్తలు సునందన, మణి పాల్గొన్నారు.

## రక్షణ కల్పించాలని ప్రేమికుల వేడుకోలు



కడప టౌన్, మేజర్ న్యూస్: సోషల్ మీడియా ఇన్ స్టాగ్రామ్ ద్వారా పరిచయమైన తామిద్దరం వివాహం చేసుకున్నామని తమకు పోలీస్ అధికారులు రక్షణ కల్పించాలని పోరుమామిళ్ల మండలం నర్సింగ కొట్టాలు కు చెందిన బండి సుమంత్,విజయనగరం జిల్లా బాడింగి మండలం వీరసాగరంకు చెందిన మరిపి సాయి ప్రత్యూష లు కోరారు.బుధవారం కడప నగరంలో వారు విలేకరులతో మాట్లాడుతూ తమకు పోలీసు రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీని కలిసేందుకు వచ్చామని తెలిపారు.ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ తామిద్దరం మేజర్లమని తెలిపారు.తాను ఎస్సీ మాల కులానికి చెందిన వాడినని చెప్పారు.తమ తల్లిదండ్రులు బండి విజయ్ కుమార్,సుమిత్ర తమ వివాహానికి అంగీకారం తెలిపారన్నారు.తాను పదవ తరగతి వరకు చదువుకున్నానని,ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈనెల 3 వ తేదీ కడప నగరంలోని ఆరోగ్యమాత చర్చిలో తాము వివాహం చేసుకున్నట్లు వివరించారు. తామిద్దరం పనులు చేసుకుని జీవిస్తామన్నారు.అయితే సాయి ప్రత్యూష తల్లిదండ్రులు శంకర్ రావు, సత్యవతి ల నుంచి తమకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.సాయి ప్రత్యూష మాట్లాడుతూ తాము కొప్పుల వెలమ కులానికి చెందిన వారమన్నారు. ఇన్ స్టాగ్రామ్ పరిచయంతో గత మూడు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నామని చెప్పారు.తాను బిఎస్సి నర్సింగ్ చదివానని చెప్పారు.తామిద్దరం మేజర్లమని సుమంత్ ను ఇష్టపడే ఇక్కడకు వచ్చాన్నారు. తన తండ్రి రాజకీయ పలుకుబడి కలిగి ఉన్నాడని,తమకు ఏదైనా జరిగితే ఆయనదే బాధ్యతని చెప్పారు.మేజర్లమైన తమ ప్రాణాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రక్షణ కల్పించాలని అధికారులను వేడుకున్నారు.ఈ సమావేశంలో బండి సుమంత్ తల్లిదండ్రులు విజయ్ కుమార్, సునీత పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల మహిళలు జాగ్రత్త పాటించాలి



కలసపాడు మేజర్ న్యూస్ : మండలంలోని : కలసపాడు మండలం లో పెండ్లి మరి కస్తూరి గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం కలసపాడు ఎస్సై సుభాన్ బాలికల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై సుభాన్ మాట్లాడుతూ మహిళలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు పాటించాలని అదేవిధంగా ఉమెన్ సేఫ్టీ, చైల్డ్ మ్యారేజి, ఆన్లైన్ బెట్టింగు, 112, 1930 తదితర వాటిపై అవగాహన కల్పించి సమాజంలో బాలబాలికలు మంచి విద్యను అభ్యసించి సమాజంలో గౌరవంగా తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన తెలిపారు అదేవిధంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులు త్వరలో జరగబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి స్కూలుకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ లు కస్తూరి గాంధీ పాఠశాల సిబ్బంది విద్యార్థులు ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఊరి బడిని కాపాడుకుంటేనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు భరోసా..!

### - యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పిలుపు.



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పేదలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందాలంటే ఊరి బడిని కాపాడుకోవాల్సిందేనని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పోరు మామిళ్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం- ఊరి బడిని కాపాడుకుందాం" అనే నినాదంతో యుటిఎఫ్ పోరుమామిళ్ల మండల అధ్యక్షులు బి.ఈశ్వరరావు అధ్యక్షతన ప్రాంతీయ సదస్సును నిర్వహించారు. ఈ సం దర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోన్ముఖా భివృద్ధికి పాటుపడుతూ, అత్యుత్తమ పౌరుల ుగా తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలు నేడు పాలకుల విధానాల ఫలితంగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యంగా హామీలిస్తున్న పాలకవర్గాలు గద్దెనెక్కాక హామీలను విస్మరిస్తూ ప్రభుత్వ విద్యను ప్రమాదం లోకి నెడుతున్నారన్నారు. సేవా రంగమైన ప్రభుత్వ బడుల నిర్వహణ బాధ్యతల నుండి పాలకులు క్రమేపి తప్పుకుంటున్నారని ఆరోపించారు. గతంలో వైసిపి ప్రభుత్వం జీవో 117 ను ప్రవేశపెట్టి, పాఠశాలల విలీనం పేరుతో ప్రభుత్వ విద్యా రంగాన్ని అస్తవ్యస్తంగా మార్చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వ విధానాన్ని అప్పటి ప్రతిపక్ష హోదాలో తప్పు పట్టిన కూటమి పెద్దలు, తాము అధికారంలోకి రాగానే 117 జీవోను రద్దుచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తామని ప్రగల్భాలు పలికారని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం జీవో 117 ను పాక్షికంగా రద్దుచేసి, దాని స్థానంలో జీవో 20 ని అమలు చేశారే తప్ప విధానాల్లో మాత్రం ఏ మార్పు లేదన్నారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ లాంటి సంస్థలతో చేసుకున్న ఒప్పందాల మేరకే ప్రభుత్వ రంగాన్ని ఉద్దేశపూర్వకంగా పాలకులు నిర్వీర్య పరుస్తున్నారని ఆయన ఆరోపించారు. సాల్ట్ పథకం అమలులో భాగంగా ప్రపంచ బ్యాంకు నుండి 1750 కోట్లు అప్పు తీసుకున్న ప్రభుత్వం, వారితో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రభుత్వ విద్యకు పాడె కట్టేందుకు ప్రయత్నిస్తున్నదని తీవ్రంగా విమర్శించారు. బోధనేతర కార్యక్రమాల పేరుతో పేద విద్యార్థులకు విద్య అందకుండా ప్రభుత్వం చేసే కుట్ర అందులో భాగమేనన్నారు. సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యను నిర్వీర్య పరుస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. పాలకుల విధానాల ఫలితంగా రాష్ట్రంలో 17వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పేదల పట్ల మక్కువ లేని పాలకవర్గాలు కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ కార్పొరేట్ విద్యకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారన్నారు. ప్రభుత్వ బడులు మూతపడితే పేద, బడుగు, బలహీనవర్గాలు విద్యకు దూరమవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడులను కాపాడుకుంటూ పేదలకు నాణ్య మైన విద్యను అందించేందుకు యుటిఎఫ్ కృషి చేస్తున్నదని అందులో భాగంగానే "ఊరిని కాపాడుకుందాం" అనే నినాదంతో యుటిఎఫ్ కార్యాచరణ ప్రారంభించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ బడిని కాపాడుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లావ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తున్నామని, ఫిబ్రవరి మాసం నుండే విద్యార్థుల ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించమని, విద్యార్థుల తల్లిదండ్రుల చైతన్య పరచడంతో పాటు, మేధావుల, విద్యావేత్తల, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఊరి బడిని కాపాడుకునేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, యుటిఎఫ్ శ్రేణులు ఊరి బడి కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. పోరుమామిళ్ల మండల విద్యాశాఖాధికారి ఎ.వెంకటయ్య, రిటైర్డ్ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డి.మార్కా రెడ్డి లులి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు యుటిఎఫ్ చేస్తున్న కృషి శ్లాఘనీయమన్నారు. కార్పొరేట్ మాయాజాలంలో పడి తల్లిదండ్రులు కార్పోరేట్ విద్యా సంస్థల వైపు మొగ్గుచూపుతూ ప్రభుత్వ బడుల పట్ల నిర్లక్ష్యం కనపరుస్తున్నారన్నారు. ప్రభుత్వ బడుల్లో అర్హత కలిగిన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తారని, దీంతోపాటు విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, సమరూప దుస్తులు, నాణ్యమైన భోజనం ఉచితంగా అందజేస్తారన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల పట్ల మోజుతో ప్రభుత్వ బడులను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఊరిబడి కనుమరుగవుతుందని, తద్వారా పేదలు చదువుకునేందుకు అవకాశం లేకుండా పోతుందని వారు పేర్కొన్నారు. యుటిఎఫ్ చేపట్టిన ఈ యజ్ఞంలో ఉపాధ్యాయ లోకం పెద్ద ఎత్తున భాగస్వాములై ఊరి బడిని కాపాడుకునేందుకు కంకణం కట్టుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కుర్రా చెన్నయ్య, కె.ప్రసాద్, ఎ.డి.దేవదత్తం, సీనియర్ నాయకులు కె.జోజయ్య, పోరుమామిళ్ల మండల ప్రధాన కార్యదర్శి ఎస్.మహబూబ్ బాషా, కలసపాడు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.బాల ఓబయ్య , సి.ప్రభాకర్, కాశినాయన మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.భాస్కర్ రెడ్డి, ఎస్.గురప్ప, బి.కోడూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.పిచ్చిరెడ్డి, ఎన్.కొండయ్య, నాయకులు ఐ.విజయ భాస్కర్, ఎస్.ఖాజా నాయబ్ రసూల్, కె.చెన్న కృష్ణయ్య, డి.సెబాస్టియన్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఎస్.దాదా పీర్, కె.గంగయ్య, బి.రవి ప్రసాద్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు సంస్థలో కోలాహలంగా హోలీ వేడుకలు

### - రంగులతో తడిసి ముద్దయిన దివ్యాంగులు,వృద్ధులు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : అమ్మచెరువు వెలుగు ప్రత్యేక పాఠశాల మరియు వృద్ధాశ్రమం నందు అంగరంగ వైభవంగా హోలీ పండుగ జరుపుకున్నారు.వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో హోలీ పండుగ దివ్యాంగులు,వృద్దులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, రంగులతో ఆడుతూ,పాడుతూ,హోలీ సంబరాలను జరుపున్నారు.హోలీ పండుగ సంగర్భంగా వెలుగు ప్రాంగణం రంగుల కాంతులు,నవ్వులతో,ఆనందంతో కళకళలాడింది.అనంతరం కన్వీనర్ భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ భారతదేశంలో అత్యంత ఉత్సాహంగా జరుపుకునే పండుగల్లో హోలీ ఒకటని,హోలీ అనేది రంగుల పండుగ మాత్రమే కాకుండా,రంగులు మనలోని మంచి గుణాలను సూచిస్తాయని తెలిపారు.ఒకరికి ఒకరు రంగులు పూయడం అంటే పరస్పరంగా మంచి లక్షణాలను స్వీకరించి పంచుకోవడమని చెప్పారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ భాగ్యలక్ష్మీ,ప్రిన్సిపాల్ లీనా కుమారి,సోషల్ వర్కర్ గీత,వార్డెన్ స్వీటీ,పిల్లలు,వృద్దులు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.






## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

### – ఏఐటియుసి మండల కార్యదర్శి ఎం.సుబ్బరాయుడు

మైదుకూరు మేజర్ న్యూస్: మైదుకూరు నియోజకవర్గ పరిధిలో అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు ఏఐటియుసి మండల కార్యదర్శి ఎం సుబ్బరాయుడు అధ్యక్షతన అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంగళవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లు మరియు హెల్పర్ల ను అక్రమంగా అరెస్టు చేయడం భావ్యం కాదని న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వెనకాడేదే లేదని గత ప్రభుత్వంలో 42 రోజులు సమ్మె చేస్తున్న సందర్భంగా ఇప్పుడు ఉన్నటువంటి ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి ఆరోజు శిబిరాలను సందర్శించి మీ న్యాయమైన డిమాండ్లను మా ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేస్తామని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి టిడిపి నాయకత్వం అంత చెప్పడం జరిగిందని ఓట్ల కోసం సీట్ల కోసం చెప్పిన మాటలు రెండు సంవత్సరాలు కావస్తున్నా అమలుకు నోచుకోపోవడం బాధాకరమని న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ఈ ప్రభుత్వంతో తెలుసుకొని మా న్యాయమైన డిమాండ్లను సాధించుకునే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని కనీస వేతనం 26వేల రూపాయలు గ్రావిటీ అమలు చేయాలని అలాగే సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలని మినీ అంగన్వాడీలను అప్డేట్ చేయాలని పిల్లలకు బాలింతలకు ఇచ్చే రేషను పెంచాలని పై డిమాండ్లను వెంటనే పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పి శ్రీరాములు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నమ్మ, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎస్ షావలి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి పీరయ్య మరియు మైదుకూరు దువ్వూరు చాపాడు మండలాలకు సంబంధించిన అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంచికి మారుపేరుగా నిలిచిన వ్యక్తి కూరాకుల చంద్రయ్య

### – పసుపులేటి చలపతి,శ్రీరామ రామాంజనేయులు నివాళి

మదనపల్లె,మేజర్ న్యూస్ : బలిజ సేవా సంఘం రాష్ట్ర నాయకులు కూరాకుల ఆంజనేయ ప్రసాద్ సోదరుడు కూరాకుల చంద్రయ్య మంచికి మారుపేరుగా నిలిచారని కురువంక సర్పంచ్ పసుపులేటి చలపతి,జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు పేర్కొన్నారు.కూరాకుల చంద్రయ్య అనారోగ్యం కారణంగా ఫిబ్రవరి 20వ తేదీన మృతి చెందారని,ఈ నేపథ్యంలో ఆయన ఉత్తరక్రియలు నాలుగో తేదీ అనగా బుధవారం మదనపల్లె పట్టణం,తిరుపతి రోడ్డులోని వారి నివాసం వద్ద జరిగాయి.ఈ కార్యక్రమానికి హాజరైన పసుపులేటి చలపతి,శ్రీరామ రామాంజనేయులు చంద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషి బ్రతికి ఉన్నప్పుడు వారు చేసిన మంచి పనులు వారు మరణించిన తర్వాత ఎప్పటికీ అలాగే ఉండిపోతాయన్నారు.చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.అనంతరం ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ మంచికి మారుపేరుగా నిలిచిన నా అన్నయ్య చంద్రయ్య భౌతికంగా మా మధ్య లేకున్నప్పటికీ ఆయన జ్ఞాపకాలు మాతో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.మా కుటుంబ అభివృద్ధికి ఆయన సేవలు అద్భుతమని కొనియాడారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా తాము ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాకర్ల కృష్ణమూర్తి,కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.



## బాణసంచా తయారీ కేంద్రాలను మూసివేయాలి

### – అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : టపాసుల తయారీ కేంద్రాలు,విక్రయశాలలో తనిఖీలు పూర్తయ్యే వరకు వాటిని మూసివేయాలని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలు జారీ చేశారు.బుధవారం ఎస్పీ మాట్లాడుతూ కాకినాడ జిల్లా,వేట్ల పాలెంలో జరిగిన బాణసంచా ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని,రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా టపాసుల తయారీ కేంద్రాలు,విక్రయశాలలపై కఠిన నిబంధనలు అమలు చేస్తున్నా మన్నారు.తనిఖీలు పూర్తయ్యే వరకు జిల్లాలోని అన్ని బాణసంచా కేంద్రాలను తాత్కాలికంగా మూసివేయాలన్నారు. మదనపల్లె, రాయచోటి సబ్–డివిజన్ల పరిధిలో రెవెన్యూ, అగ్నిమాపక శాఖల సమన్వయంతో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన పెట్రోలియం,పేలుడు పదార్థాల భద్రతా సంస్థ నిబంధనల ప్రకారం బాణసంచా నిల్వ కేంద్రాలకు ఖచ్చితంగా లైసెన్స్‌లు ఉండాలన్నారు.ఎక్స్‌ప్లోజివ్ రూల్స్, పీఈఎస్ఓ నిబంధనల ప్రకారం లైసెన్సులు ఉన్నాయా లేదా అని తనిఖీ చేయడం జరుగుతోందన్నారు. గోడౌన్లలో తగినంత ఇసుక, నీరు, అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉండాలని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా స్పార్క్–ప్రూఫ్ సిస్టమ్స్ ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి విక్రయశాల వద్ద ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటి ఫీడ్‌ను స్థానిక పోలీస్ స్టేషన్‌కు అనుసంధానించాలని ఆదేశించారు. అనుమతించిన పరిమితికి మించి బాణసంచా నిల్వ చేస్తే వాటిని సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తయారీ కేంద్రాల్లో కార్మికులు కాటన్ దుస్తులనే ధరించాలని,నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.అక్రమంగా టపాసులు నిల్వ చేసినట్లు గమనిస్తే 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## ఫ్రూట్ కవర్లతో నాణ్యమైన పండ్ల దిగుబడి సాధ్యం

### – మైదుకూరు ఉద్యాన శాఖ అధికారి సి. రామకృష్ణ



చెన్నూరు మేజర్ న్యూస్: మామిడి పూత,పిందె దశలో సస్యరక్షణ చర్యలు మరియు సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని మైదుకూరు ఉద్యాన శాఖ అధికారి సి.రామకృష్ణ తెలిపారు.బుధవారం చెన్నూరు మండల పరిధిలోని ఓబులంపల్లి, గుర్రంపాడు రెవెన్యూ గ్రామాల్లో సాగులో ఉన్న మామిడి తోటలను ఆయన పరిశీలించారు.మారిన వాతావరణ పరిస్థితుల ప్రభావంతో మామిడి తోటల్లో చీడపీడల ఉధృతి పెరిగిందని,వాటి నివారణకు అధికంగా రసాయన మందులు పిచికారీ చేయాల్సి వస్తోందన్నారు. ఈ సమస్యలకు పరిష్కారంగా మ్యాంగో ఫ్రూట్ కవర్లు ఉపయోగకరమని ఆయన సూచించారు.మామిడి తోటలకు ఎకరానికి సుమారు 6000 కవర్లు అవసరమవుతాయని, కాయ పరిమాణాన్ని బట్టి ఒక్క కవర్ ధర రూ.1.75 నుండి రూ.2.25 వరకు ఉంటుందని తెలిపారు.సన్న నిమ్మకాయ పరిమాణంలో ఉన్నప్పుడు కవర్లు తొడగడం ఉత్తమమని సూచించారు.ఒకసారి వాడిన కవర్లను రెండు నుండి మూడు సీజన్ల వరకు ఉపయోగించవచ్చని వెల్లడించారు.ఉద్యాన శాఖ ద్వారా 50 శాతం రాయితీ కింద హెక్టారుకు 15 వేల కవర్లకు రూ.15,000 వరకు సబ్సిడీ అందిస్తున్నామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్రంపాడు వ్యవసాయ సహాయకుడు సునీల్, రైతులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా

## సైబర్ క్రైమ్, డిజిటల్ సేఫ్టీపై అవగాహన

**కడప రిమ్స్ మేజర్ న్యూస్** : మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా , శిశు సంక్షేమ మరియు సాధికారిత శాఖ ఆధ్వర్యంలో ఈరోజు (04-03-2026) కడపలోని వివేకానంద మహిళా డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్ , డిజిటల్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా , శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి పి. రమాదేవి హాజరై ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మన జీవితం డిజిటల్ ప్రపంచంతో ముడిపడి ఉందని, మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఆన్‌లైన్ షాపింగ్ వంటి సేవలు దైనందిన జీవితంలో భాగమయ్యాయని తెలిపారు. అయితే ఈ సౌకర్యాలతో పాటు సైబర్ నేరాల ముప్పు కూడా పెరుగుతోందని పేర్కొన్నారు. మహిళలు, టీనేజర్లు ఆత్మవిశ్వాసంతో పాటు డిజిటల్ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సురక్షితమైన డిజిటల్ సమాజం నిర్మాణానికి అందరూ కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సైబర్ నేరాలు ఎదురైనప్పుడు భయపడకుండా తక్షణమే ఫిర్యాదు చేయాలని, అందుకు ప్రభుత్వం అందుబాటులో ఉంచిన హెల్ప్‌లైన్ నెంబర్లను వినియోగించుకోవాలని విద్యార్థులకు వివరించారు.



**అవసరమైన హెల్ప్‌లైన్ నెంబర్లు**

సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ -- 1930, ఉమెన్ హెల్ప్‌లైన్ -- 181, చైల్డ్ హెల్ప్‌లైన్ -- 1098, పోలీస్ హెల్ప్‌లైన్ -- 112, లీగల్ హెల్ప్‌లైన్ -- 15100, ఈ కార్యక్రమంలో మిషన్ శక్తి కో–ఆర్డినేటర్ శ్రీమతి ఎన్. శోభా రాణి,ర్లాఖీ శ్రీమతి జ్యోతి, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఎన్. అశ్వని, కళాశాల కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## మదనపల్లె మునిసిపల్ పరిధిలో మార్కెట్‌కి ఓపెన్ టెండర్లు

### - రూ.78 లక్షలకు డైలీ మార్కెట్ కోడ్ చేసిన హెచ్చు పాటదారు

### - మునిసిపల్ కమీషనర్ ప్రమీల



మదనపల్లె,మేజర్ న్యూస్ : 2026-27 ఏడాదికిగాను మునిసిపల్ పరిధిలో మార్కెట్లు,మటన్ మార్కెట్,జంతు వదశాలకు సంబంధించి వేలంపాట నిర్వహించడం జరిగిందని మదనపల్లె మునిసిపల్ కమీషనర్ ప్రమీల తెలిపారు.ఈ సందర్బంగా బుధవారం ఆమె మాట్లాడుతూ ఇప్పటికే మూడుసార్లు ఓపెన్ యాక్షన్ నిర్వహించిన టెండర్లలో పాల్గొనడానికి ఎవరు రాలేదన్నారు.దీనిపై తిరిగి నేడు బాక్స్ టెండర్ కమ్ ఓపెన్ యాక్షన్ నిర్వహించడం జరిగిందని చెప్పారు.ఇందులో డైలీ మార్కెట్ కు మాత్రం ఒక్కరు పాల్గొన్నారని ,ఇందులో భాగంగా ఏ.ప్రసాద్ అనే వ్యక్తి 78 లక్షలకు పాడటం జరిగిందని వివరించారు.దీని ఆమోదం కోసం మునిసిపల్ కౌన్సిల్ ముందు పెట్టడం జరుగుతుందని,అక్కడ ఆమోదం లబిస్తే,2026-27కు లీజు అమల్లోకి వస్తుందని ఆమె వెల్లడించారు.

## భక్తి శ్రద్ధలతో లలితా పరమేశ్వరీదేవి వార్షికోత్సవం

### ఆలయ వ్యవస్థాపకులు లింగాల కేశవ శర్మ



కమలాపురం మేజర్ న్యూస్ : నగర పంచాయతీ పరిధిలోని కమలాపురం కాజీపేట ప్రధాన రహదారి సమీపంలో పాగేరు నది ఒడ్డున వెలసిన త్రిలోక జనని శ్రీలలితాపరమేశ్వరీదేవి ఆలయ ఏకాదశ వార్షికోత్సవ వేడుకలను బుధవారం వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఆలయ వ్యవస్థాపకులు లింగాల కేశవశర్మ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు . ఉదయం

అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరి చారు . అనంతరం పంచామృతాభిషేకం, అలంకరణ మహా గణపతి హోమం, రుద్రస్వాహాకార హోమం, నవగ్రహ హోమం, మహా చండీ హోమం, తీర్థ ప్రసాదా అందజేశారు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి పూజలు నిర్వహించారు అనంతరం మధ్యాహ్నం గొప్ప అన్నదాన కార్యక్రమాలు నిర్వహిచారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేశారు.

## వాహనాదారులకు అవగాహన

కలసపాడు మేజర్ న్యూస్ : స్థానిక తెల్లపాడు క్రాస్ రోడ్డు దగ్గర కలసపాడు ఎస్సై సుభాన్ మరియు సిబ్బంది తో వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ పిల్లల డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రికార్డులు లేని వాహనాలను పై చలానాలు విధించడం అయినది. అనంతరం వాహనాదారులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసుల అజాముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు తమ విజ్ఞాన సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవాలి

### - సీనియర్ సిటియన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిగోపాలకృష్ణ

### - ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఫిబ్రవరి నెల 28వ తేది సైన్స్ దినోత్సవం రోజు స్థానిక జీఆర్టీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు జరిగిన సైన్స్ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు బుధవారం ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరిగింది.స్థానిక జిఆర్టీ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ నందు కో - ఆర్డినేటర్ జగన్మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమానికి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ,హెచ్.ఎం తేజశ్రీ, కన్వీనర్ సురభి హేమలత,మరియు అసోసియేషన్ నాయకులు పిసి తిమ్మయ్య,కరుణాకర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ దినోత్సవంలో ప్రతిభకు దర్పణం పట్టిన విద్యార్థుల ప్రదర్శనను అభినందించారు.ఇందులో వారు సృజనాత్మకతకు అద్దం పట్టే విధంగా వాక్యూమ్ క్లీనర్,ట్రాఫిక్ సిగ్నల్స్,పొల్యూషన్ కంట్రోల్ తో పాటు వివిధ అంశాలపైన నమూనాలు ప్రదర్శించారు.ప్రతి విద్యార్థి చదువుతోపాటు సైన్స్ పట్ల,సమాజం పట్ల అవగాహన పెంచుకొని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం అతిథులు చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా రత్న అవార్డు అందుకున్న పోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ

### - శుభాకాంక్షలు తెలిపిన పట్టణ ప్రముఖులు



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : విజయవాడ సర్వోత్తమ గ్రంథాలయం సవ్యసాచి కంపెనీ ఇండియా,శ్రీశ్రీ కళావేదిక వారి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళలను గుర్తించి మహిళా రత్న అవార్డు,ఉమెన్ ఎక్సెలెన్స్ అవార్డు ప్రదానం చేయడం చాలా సంతోషంగా ఉందని పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ పేర్కొన్నారు.ఇందులో భాగంగా మంగళవారం శ్రీశ్రీ కళావేదిక చైర్ పర్సన్ ప్రతాప్ కుమార్,కన్వీనర్ ఈశ్వరి భూషణ్ వారి కమిటీ సభ్యులు చేతుల మీదుగా తాను అవార్డు అందుకోవడం పట్ల లలితమ్మ హర్షం వ్యక్తం చేశారు.ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో పనిచేస్తున్న పోర్డ్ సంస్థ గుర్తించి ఉమెన్ ఎక్స్ లెన్స్ అవార్డు ఇవ్వడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు.ఈ అవార్డు తమ బాధ్యతను మరింత పెంచిందని,తమ సేవలను గుర్తించి,ఎంపిక చేసిన ఆయా సంస్థల నిర్వహకులకు ధన్యవాదములు తెలిపారు.మహిళా రత్న అవార్డు అందుకున్న జల్లా లలితమ్మకు అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలోని వివిధ పార్టీల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు,ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.